www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇయ్యాలని

లబ్ధిదారులు జనగామమున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా




3

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 283 బుధవారం 19- 03 - 2025 ఎడిటర్ : పి. జయరాం పేజిలు : 8 వెల : 4

# భూమికి చేరిన సునీతా

- అంతరిక్షంలోకి వెళ్లి.. 8 ఎనిమిది రోజుల్లో తిరిగి వస్తారని అంతా అనుకున్నారు
- వ్యోమ నౌకలో అంతరాయం ఏర్పడడంతో..
- దాదాపు తొమ్మిది నెలలు అంతరిక్షంలో..



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దాదాపు తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక ఎట్టకేలకు భూమికి చేరుకొంది. భారత కాలమానం ప్రకారం.. మార్చి 19వ తేదీ తెల్లవారుజామున 3.27గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ఇది దిగింది. అప్పటికే అక్కడకు చేరుకున్న సహాయ బృందాలు క్రూ డ్రాగన్‌ను వెలికితీశాయి. ల్యాండింగ్ అనంతరం వీరిద్దరిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు.అక్కడ వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

అయితే వారికి ఈ వైద్య పరీక్షలు ఎందుకంటే.. అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల కండరాల ద్రవ్యరాశి, ఎముకల సాంద్రత రెండూ తగిపోతాయి. అంతరిక్షంలో ఎముకలకు బరువు ఉండదు. అవి భూమిపై అనుభవించే అదే ఒత్తిళ్లకు లోబడవు కాబట్టి వాటి సాంద్రత తగ్గుతుంది. దీని వల్ల ఎముకలు పెళుసుగా మారి, విరిగిపోయే ప్రమాదం ఉందని వైద్యులు స్పష్టం చేశారు. అలాగే గురుత్వాకర్షణ శక్తి లేకుంటే కండరాలు వేగంగా బలహీనపడతాయి. ఎముకలు భూమిపై కంటే చాలా వేగంగా కాల్షియం వంటి ఖనిజాలను కోల్పోతాయి. దీని ఫలితంగా ఎముకల సాంద్రత, కండరాల బలం తగ్గిపోతాయి. భూమికి తిరిగి వచ్చినప్పుడు ఇవి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయని వైద్యులు ఇప్పటికే వెల్లడించారు.

వ్యోమగాములు 6 నెలల కంటే ఎక్కువకాలం అంతరిక్షంలో ఉంటే, వాళ్లు భూమికి తిరిగి వచ్చినప్పుడు బోన్ ఫ్రాక్చర్ రిస్క్‌ను ఎదుర్కుంటారు. అలాగే వాళ్ల ఎముకల సాంద్రత తగ్గడం వల్ల వెన్నునొప్పి తదితర సమస్యలు ఎదురు కావచ్చునని వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఎముకల సాంద్రతను పెంచడం కోసం వాళ్లకు 3 నెలల పాటు సప్లిమెంట్స్ ఇవ్వనున్నారు.

మరోవైపు

2

## ప్రధానికి రాహుల్ మద్దతు



– తొక్కిసలాట ఘటనలో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం


తొలిఅడుగు, హైదరాబాద్ : మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ స్పందించారు కానీ.. తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు

2


## ఔరంగజేబు సమాధిపై వివాదం

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి తొలగింపు డిమాండ్స్ హింసాత్మక ఘటనలకు దారి తీయడంతో నాగ్‌పూర్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కర్ఫ్యూ

2




## ముగిసిన పోసాని సీఐడీ కస్టడీ విచారణ



తొలిఅడుగు, గుంటూరు : గతంలో ప్రతిపక్ష నేతలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్టయిన ప్రముఖ నటుడు పోసాని కృష్ణ మురళి కస్టడీలోకి తీసుకుని చేపట్టిన విచారణ పూర్తయింది. దాదాపు నాలుగు గంటలపాటు ఈ విచారణ సాగింది. ఈ విచారణ తర్వాత జీజీహెచ్‌లో పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత జిల్లా జైలుకు తరలించారు అయితే పోసానిని మరోసారి కస్టడీ విచారణకు తీసుకోవాలని సీఐడీ భావిస్తున్నట్లు సమాచారం. ఇక పోసాని బెయిల్ పిటిషన్ బుధవారానికి కోర్టు వాయిదా వేసింది. పోసాని కృష్ణమురళిని కస్టడీకి అనుమతిస్తూ గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై గతంలో అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు మార్ఫింగ్

2

## మరోసారి విజయసాయి రెడ్డికి సీఐడీ నోటీసులు



తొలిఅడుగు, అమరావతి : మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి మంగళగిరి సీఐడీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు ఈ నెల 25వ తేదీన విజయసాయి రెడ్డి మళ్లీ విచారణకు రావాలని నోటీసులో తెలిపారు. కాకినాడ సీ పోర్ట్, సెజ్ వ్యవహారంలో గత బుధవారం విచారణకు సీఐడీ అధికారులు పిలిచిన విషయం తెలిసిందే. విజయవాడ సీఐడీ కార్యాలయంలో 5 గంటల పాటు విజయసాయి రెడ్డిని విచారణ చేశారు. అవసరమైతే మళ్లీ రావాలని సీఐడీ అధికారులు చెప్పారు. ఆ మేరకు విజయసాయి

2

## అనకాపల్లి జిల్లాలో అలజడి

తొలిఅడుగు, ఏపీ అనకాపల్లి జిల్లా కసింకోట మండలం.. బయ్యవరం హైవేపై మంగళవారం ఉదయం ఒక్కసారిగా అలజడి మొదలైంది.. హైవే కల్వర్టు కింద ఓ బెడ్ షీట్ చుట్టి ఉంది. చుట్టూ కుక్కలు ఉన్నాయి.. ఈగలు కూడా తిష్టవేశాయి.. ఏం అర్థకావడం లేదు.. రగ్గు.. మూట లాగా కట్టి ఉండటం చూసి..

2




## కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

తొలిఅడుగు, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై ఇవాళ( మంగళవారం) విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది.

2




## బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ పోలీసు శాఖ బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం మోపుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యూఎన్సర్లపై కేసులు నమోదు చేస్తోంది. తాజాగా 11 మంది ఫేమస్ సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. హర్షసాయి, యాంకర్ శ్యామల, విష్ణుప్రియ, సుప్రీత,హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజలపై పోలీసు కేసు నమోదైంది. వీరందరిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియరావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్స్ విషయంలో సజ్జనార్ చాలా సీరియస్‌గా ఉన్నారు. ట్విటర్ ద్వారా అందరి గుట్టు బయటపెడుతూ ఉన్నారు. కొద్ది రోజుల క్రితం హర్షసాయికి సంబంధించిన ఓ వీడియోను తన అకౌంట్లో పెట్టారు. హర్షసాయిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్

2

## మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలు గడిపిన తర్వాత నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమికి తిరిగి రాబోతున్నారు. చిక్కుకు పోయిన సునీత, విల్మోర్‌లతో స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ క్రూ-9 బయలుదేరింది. భూమికి

2

## కీలక బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం



తొలిఅడుగు, హైదరాబాద్ : దీర్ఘకాలికంగా ఎటూ తేలకుండా ఉండిపోయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది. గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గకరణకు లైన్ క్లియర్ కావడంతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల

2

# ప్రధాని మోదీకి రాహుల్ మద్దతు

ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలతో తాము పూర్తిగా ఏకీభవిస్తామన్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘన నివాళులర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్ అంటే ఏమిటనేది ఈ మహాకుంభమేళ ద్వారా మరోసారి ప్రపంచానికి నిరూపితమైందన్నారు. జనవరి 29వ తేదీన మౌని అమావాస్య. ఈ నేపథ్యంలో కోట్లాది మంది ప్రజలు పుణ్య స్నానమాచరించేందుకు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు భక్తులు మరణించగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం మహాకుంభమేళలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగింది. ఆయా ఘటనల్లో మృతులకు ప్రధాని మోదీ ఘన నివాళులర్పించ లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.

# మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు

మొదటి పేజీ తరువాయి

తిరిగి వచ్చిన తర్వాత, సునీత విలియమ్స్ త్వరలో భారతదేశానికి రావచ్చు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మేరకు సునీత విలియమ్స్‌కు ఒక లేఖ రాశారు. క్షేమంగా భూమికి చేరుకోవాలని ఆకాంక్షించిన ప్రధాని, ఆ వెంటనే భారతదేశానికి రమ్మని ఆహ్వానించారు. ప్రధాని మోదీ సునీతా విలియమ్స్‌కు రాసిన లేఖలో 'మీరు వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ, మా హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు' అని ప్రధాని మోదీ రాశారు. 'సునీత విలియమ్స్ సురక్షితంగా తిరిగి రావాలని ప్రపంచం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తుండగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ఈ భారతమాత బిడ్డ కోసం అత్యంత ఎదురుచూస్తున్నారు' అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ట్వీట్ చేశారు. మార్చి 1న ప్రధాని మోదీ సునీతా విలియమ్స్‌కు ఈ లేఖ రాశారు. ఇందులో ప్రధానమంత్రి, 'భారత ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. "ఒక కార్యక్రమంలో ప్రముఖ వ్యోమగామి మైక్ మాసిమినోను కలిశాను. సంభాషణ సమయంలో సునీత పేరు ప్రస్తావనకు వచ్చింది. సునీత గురించి, ఆమె పని గురించి ఎంత గర్వపడుతున్నామో చర్చించుకున్నాము. దీని తర్వాత లేఖ రాయకుండా ఉండలేకపోయాను." అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'అమెరికా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ , మాజీ అధ్యక్షుడు బిడెన్‌ను కలిసినప్పుడల్లా, సునీత గురించి అడిగేవాడినని. మీ విజయాల పట్ల 140 కోట్ల మంది భారతీయులు ఎల్లప్పుడూ గర్వపడుతున్నారు. ఇటీవలి సంఘటనలు మీ స్ఫూర్తిదాయకమైన దృఢ సంకల్పాన్ని గుర్తు చేశాయి. భారత ప్రజలు మీ ఆరోగ్యం కోసం, మిషన్ విజయం కోసం ప్రార్థిస్తున్నారు. అంటూ ప్రధాని రాసిన లేఖలో పేర్కొన్నారు. "మీ తల్లి బోనీ పాండ్యా మీరు సురక్షితంగా తిరిగి రావడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, దివంగత దీపక్ భాయ్ ఆశీస్సులు కూడా మీకు ఉన్నాయని పూర్తిగా నమ్మకం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాశారు. 2016లో అమెరికా పర్యటనలో మీతో పాటు ఆయనను కలిశాను. మీరు అంతరిక్షం నుండి తిరిగి వచ్చిన తర్వాత భారతదేశంలో మిమ్మల్ని కలవడానికి ఎదురుచూస్తున్నాము. భారతదేశ గొప్ప కుమార్తెకు ఆతిథ్యం ఇవ్వడం భారతదేశానికి సంతోషకరమైన విషయం." అంటూ ప్రధాని మోదీ రాశారు. ఈ లేఖలో, ప్రధాని మోదీ సునీతా విలియమ్స్ భర్త మైఖేల్ విలియమ్స్‌ను కూడా అభినందించారు. సునీతా విలియమ్స్‌తోపాటు బుచ్ విల్మోర్ సురక్షితంగా తిరిగి రావాలని ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు.

# కీలక బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

వర్గీకరణను అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. తాజాగా తెలంగాణ శాసనసభ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా.. వీటిని వివిధ గ్రూపులుగా విభజించి అమలు చేయనున్నారు. ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గంలో మాల, మాదిగలతో పాటు ఇతర ఉప కులాలందరికీ కలిపి ఈ రిజర్వేషన్లు అమలు చేసేవారు. దీంతో తక్కువ శాతం జనాభా ఉన్న వారు ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారంటూ అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో మాదిగల సంఖ్యకు తగిన విధంగా రిజర్వేషన్లు రావడంలేదంటూ రిజర్వేషన్లను వర్గీకరించాలంటూ ఎమ్మార్పీఎస్ ఓ ఉద్యమాన్ని చేపట్టింది. కొన్ని రాష్ట్రాలు వర్గీకరణను అమలుచేసే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆ తర్వాత కోర్టు కేసుల కారణంగా అవి నిలిపివేయాల్సి వచ్చింది. తాజాగా న్యాయస్థాన తీర్పుతో చిక్కుముడి వీడినట్లైంది. ఎస్సీలకు రాజ్యాంగబద్ధంగా 15 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఈ కోటాలో మాలలే ఎక్కువగా లబ్ధిపొందుతున్నారంటూ 1970 సంవత్సరంలోనే ఉద్యమం మొదలై.. కాలక్రమేణా తీవ్రరూపం దాల్చింది. జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ మాదిగల నుంచి వినిపించింది. విద్య, ఉద్యోగాల్లో మాదిగలు తక్కువగా ఉన్నారనే డిమాండ్‌తో వర్గీకరణ ఉద్యమం ఊపందుకుంది. మాదిగల పోరాటంతో 1995లో ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ మాదిగల వాదన నిజమేనంటూ 1996లో నివేదికను సమర్పించింది. ఈ నివేదికను ఆధారంగా చేసుకుని 1997 జూన్‌లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీగా వర్గీకరిస్తూ జీవో విడుదల చేసింది. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. దీనిని అసెంబ్లీ ఆమోదించగా రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. 2004లో దీనిని సుప్రీంకోర్టు కొట్టివేయడంతో చట్టానికి చుక్కు ఎదురైంది. ఎస్సీ కులాల జాబితాలో జోక్యం, రిజర్వేషన్ల వర్గీకరణ అధికారం రాష్ట్రప్రభుత్వాలకు లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పడంతో అప్పటినుంచి ఈ సమస్య పెండింగ్‌లో పడింది. 2024లో సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా ప్రాతిపదికన కల్పించే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇవ్వడంతో వివిధ రాష్ట్రప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చర్యలు చేపట్టాయి.

# అనకాపల్లి జిల్లాలో అలజడి

మొదటి పేజీ తరువాయి

అనుమానం వచ్చింది.. దీంతో ఏంటో చూద్దామని స్థానికులు అక్కడికి వెళ్లారు.. దగ్గరకు వెళ్లి చూసేసరికి దెబ్బకు షాకయ్యారు.. బెడ్ షీట్లో ఉన్నది మృతదేహంగా గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అది.. మహిళకు చెందిన సగం మృతదేహంగా పోలీసులు గుర్తించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. విచారణ ప్రారంభించారు. ఓ మహిళను అత్యంత దారుణంగా హత్య చేసి.. ఆపై ఆమె సగం శరీర భాగాలు తీసుకువచ్చి పడేసినట్టు గుర్తించారు. మృతదేహంలో.. నడుము నుంచి కాళ్ళ వరకు భాగాలున్నాయి.. దీంతో పాటు ఓ చేయి ఉంది. గర్ల లాంటి బెడ్ షీట్లో.. సగం మృతదేహాన్ని చుట్టి.. తీసుకొచ్చి కల్వర్టులో పడేశారు గుర్తుతెలియని దుండగులు. సమాచారం అందుకున్న అనకాపల్లి డిఎస్పీ శ్రావణి ఘటన స్థలిని పరిశీలించారు.. పలు వివరాలు సేకరించారు. క్లూస్ టీం కూడా రంగంలోకి దిగింది. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గుర్తుతెలియని ఆ మహిళ ఎవరై ఉంటుంది..? ఎవరు హత్య చేసి ఉంటారు.. అనేదానిపై పోలీసులు కూపి లాగుతున్నారు. ఈ ఘటనపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.. మిస్సింగ్ మహిళ వివరాలు కూడా ఆరాతీస్తున్నారు. కాగా.. ఈ ఘటన స్థానికంగా

# కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి

మహదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరపు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్షల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు.

# ఔరంగజేబు సమాధిపై వివాదం

మొదటి పేజీ తరువాయి

విధించారు. భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 163 ప్రకారం, నగర పోలీసు కమిషనర్ రవీందర్ కుమార్ సింఘాల్ పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని కొత్వాలీ, గణేశ్‌పేట్, తహసీల్, లకడ్‌గంజ్, పాంచ్‌పావులీ, శాంతినగర్, సక్కర్‌దరా, నందన్ వన్, ఇమామ్‌వాడా, యోధరానగర్, కపిల్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. తదుపరి ఆదేశాలు వెలువడే వరకూ కర్ఫ్యూ అమల్లో ఉంటుందని అన్నారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిన్న నగరంలోని మహల్ ప్రాంతంలోగల శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు నిరసనకు దిగారు. ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఔరంగజేబు ఫొటో, సమాధి నమూనాకు నిప్పు పెట్టారు. దీనికి ప్రతిగా మరికొందరు నిరసనకు దిగారు. పోలీసులపై, వారి వాహనాలపై రాళ్లు రువ్వారు. ఓ వాహనానికి నిప్పు పెట్టారు. లాఠీ చార్జ్, భాష్పవాయువు ప్రయోగించి పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు. ఈ హింసాత్మక ఘటనలో పలువురికి గాయాలు య్యాయని పేర్కొన్నారు. ఈ ఘటనలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందిస్తూ వదంతులు నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతి నెలకొల్పాలని పిలుపుని చ్చారు. చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

చేస్తున్న వారిపై వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ సంచలన కామెంట్లు చేశారు. ఈ మేరకు ఆయన మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బెట్టింగ్ యాప్స్‌పై ఓ సిటిజన్ ఫిర్యాదు చేశారని, ఆ కేసు మేరకు మొత్తం 11 మంది ఇన్‌ఫ్లూఎన్సర్లపై క్రిమినల్ కేసులు పెట్టామని తెలిపారు. నిందితుల సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నామన్నారు. ఏఏ యాప్స్ ప్రమోట్ చేశారు, ఎలాంటి వీడియోలు పెట్టారనే అంశాలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ఎవరూ ప్రమోట్ చేయవద్దని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ముగిసిన పోసాని సీఐడీ కస్టడీ విచారణ

మొదటి పేజీ తరువాయి

చిత్రాలను విలేకరుల సమావేశంలో పోసాని ప్రదర్శించారు. దీనిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను పీటీ వారెంట్‌పై కర్నూలు నుంచి గుంటూరు తీసుకువచ్చారు. గత బుధవారం స్థానిక కోర్టులో పోసానిని హాజరుపరచగా రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించారు. అయితే పోసానిని కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సీఐడీ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అందుకు మంగళవారం న్యాయస్థానం అనుమతి ఇచ్చిన విషయం విధితమే. గత వైసీపీ ప్రభుత్వం... పోసాని కృష్ణ మురళిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించింది. అయితే పోసాని కృష్ణమురళి వివిధ సమయాల్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్‌తోపాటు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్‌లలో పోసానిపై పలువురు వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆ క్రమంలో ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని తన నివాసంలో ఏపీ పోలీసులు పోసానిని అరెస్ట్ చేసిన సంగతి

# మరోసారి విజయసాయి రెడ్డికి సీఐడీ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

రెడ్డికి సీఐడీ అధికారులు మళ్లీ నోటీస్‌లు జారీ చేశారు. కాగా..కాకినాడ సీపోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ అధిపతి కేవీ రావు నుంచి అక్రమంగా వాటాలను బదిలీ చేసుకున్నారన్న ఆరోపణలపై విజయసాయిరెడ్డిని గతంలో మంగళగిరి సీఐడీ పోలీసులు ప్రశ్నించారు. వాటాలు ఏ విధంగా తీసుకున్నారు, బలవంతంగా లాక్కున్నారా, బలవంతంగా తీసుకుంటే ఇందులో ఎవరెవరి పాత్ర ఎంత ఉందనే విషయాలపై అధికారులు విచారణ జరిపారు. కేవీ రావు ఫిర్యాదు మేరకు విజయసాయిరెడ్డితో పాటు మొత్తం ఐదుగురిపై సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు ఈ కేసులో ఏ-1 విక్రాంత్ రెడ్డి,ఏ-2 విజయసాయిరెడ్డి, ఏ-3 శరత్ చంద్రారెడ్డి, ఏ-4 శ్రీధర్, ఏ-5గా అరబిందో రియాల్టీ ఇన్‌ఫ్రా ఉన్నారు. గతంలో ఇచ్చిన నోటీసుల్లో 506, 384, 420, 109, 467, 120 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్లను సీఐడీ అధికారులు ప్రస్తావించారు.

## భూమికి చేరిన సునీత

అంతరిక్షంలోకి వెళ్లి.. 8 ఎనిమిది రోజుల్లో తిరిగి వస్తారని అంతా అనుకున్నారు. కానీ వ్యోమ నౌకలో అంతరాయం ఏర్పడడంతో.. 8 నెలల అనంతరం వారు భూమిపై తిరిగి వచ్చారు. దీంతో అటు సునీతా విలియమ్స్, ఇటు విల్‌మోర్ కుటుంబ సభ్యులు వీరిని కలిసే క్షణాల కోసం ఎదురు చూస్తున్నారు. 2024, జూన్ 5వ తేదీన ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక "స్టార్‌లైనర్"లో సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం ఈ ఇద్దరు వ్యోమగాములు వారం రోజులకే భూమికి చేరుకోవాల్సి ఉంది.

హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని లబ్ధిదారులు జనగామమున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

## – ఇంటి నెంబర్లు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం డిమాండ్

తొలిఅడుగు, జనగామ, మార్చి 18 : జనగామ పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని మంగళవారం జనగామ మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా సిపిఎం కార్యదర్శి మోకు కనకా రెడ్డి జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ 2012-2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ పట్టణంలోని ఇండ్లు లేని వారందరికీ శామీర్పేట గ్రామ శివారులో 1144 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ వాటికి స్థలాలు చూపించలేదు. సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించి అధికారుల ద్వారా స్థలాలను లేఔట్ చేయించి ప్రజలకు ఇప్పివ్వడం జరిగింది. ఆ స్థలంలో పేదలు తమకు కలిగేదాంట్లో ఒక్కొక్క రూము వేసుకున్నారు . కానీ వాటికి ఇంటి నెంబర్లు వేయమని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించడం అయినా ఫలితం లేదు ఇప్పుడు జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కి వినతి పత్రం . ఇవ్వడం జరిగింది ..ఈ సందర్భంగా ఇంటి నెంబర్లు ఏప్రిల్ మొదటి వారంలో నెంబర్లు వేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఒకవేళ నెంబర్లు వేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు రూపకల్పన చేసి పాలనను ఎండా కడతామని వారు హెచ్చరించారు. ఇండ్లు నిర్మించుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లోను ఇచ్చి మౌలిక వసతులు మంచినీరు కరెంటు రోడ్లు సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి బిట్ల గణేష్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం




లింగం నాయకులు ఎండి గౌసియా సౌందర్య ధరావత్ మహేందర్ మీత్య నాయక్ సురేష్ సుధాకర్ వెంకటేష్ ఉపేందర్ బాలస్వామి రజిత జయ సంతోష గంగా కౌర్ మల్లమ్మ పద్మ రేణుక రహిమ విజయలక్ష్మి అమల శైలజ కమల బాబురావు రాములు అభేద పరమేశ్వరి ఇందిరా బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సిపిఎం రిలే నిరాహార దీక్షలు 53వ రోజు

## – స్పందించి అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి – బూడిది అంజమ్మ ఐద్వా జిల్లా మహిళా సంఘం నాయకురాలు

తొలిఅడుగు, జనగామ, మార్చి 18 : జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు మంగళవారం 53వ రోజు మహిళా సంఘం జిల్లా 5వ నాయకురాలు బూడిది అంజమ్మ దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ



జిల్లా కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు ఇప్పటికైనా ఎంపీ మరియు అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి తక్షణమే ఇవ్వాలి ఈ న్యాయమైన దీక్షలకు జనగామ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఇక్కడున్న మహిళలందరినీ ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు ఇక్కడ మొత్తం మహిళలు ఉదయం లేచి మున్సిపల్ లో హెూటల్లో పని చేసుకుని రాత్రి పూట ఇంటికి కాలునడకన వస్తుంటారు కాబట్టి వారి న్యాయమైన కోరికను అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రజానాట్యమండలి కళాకారుల సంగం నుండి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వెంటనే ప్రభుత్వ కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఈక్కడ అండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్ దీక్షలు కూర్చున్నవారు. ఎర్రోజు విజయ నల్ల అండాలు పైజ్ఞాపురం పోచమ్మ రూత మేక నరసమ్మ మన మీద ప్రశాంత్ సీనేటి సీనేటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్ట్

తొలి అడుగు, చిన్నకోడూరు, మార్చి 18 : నిన్న జరిగినటువంటి ఓయూ లో విద్యార్థులు అక్రమ అరెస్టులు నిరసిస్తూ ఈరోజు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినటువంటి బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బయలుదేరినటువంటి బీఆర్ఎస్వీ చిన్న కోడూరు మండల నాయకులను అరెస్ట్ చేసిన పోలీస్ లు మండల అధ్యక్షులు గుజ్జ రాజు మాట్లాడుతూ... మమ్మల్ని ఉదయాన్నే అరెస్ట్ చేయడం అమానుషమని కాంగ్రెస్ పార్టీలో నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేదా అని అన్నారు. ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర ప్రభుత్వం భయపడుతూ ఇట్లాంటి అక్రమ అరెస్టులకు ఎవరు వనికేది లేదు అని అక్రమ అరెస్టులకు భయపడేది ఎవరు లేరని తేల్చి చెప్పారు...నిరసన తెలిపే హక్కును హరిస్తూ ఆంక్షలు విధించడం అమానుషం. ఇది పూర్తి రాజ్యాంగ విరుద్ధమైన చర్య... ఓయూ విద్యార్థులకు బిఆర్ఎస్వి ఎప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయకుండా, 13 నెలల కాలంలో ఇంతవరకు విద్యాశాఖ మంత్రి నే నియమించకుండా విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం పబ్బ గడుపుతున్నారు అని అన్నారు... ఇప్పటికైనా ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేసే పనిలో ప్రభుత్వం పని చేయాలని అన్నారు.. అరెస్ట్ చేసిన వారిలో బీఆర్ఎస్వీ



సిద్దిపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి భానుచందర్, బీఆర్ఎస్వీ మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, సాయి, అనిల్ ఉన్నారు..

# మాడభూషి జీవితం నేటి తరానికి ఆదర్శం

తొలిఅడుగు డెస్క్ : మాడభూషి అనంత శయనం అయ్యంగార్ ప్రముఖ న్యాయవాదిగా, సామాజిక కార్యకర్తగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా, అత్యుత్తమ పార్లమెంటు సభ్యుడిగా, వక్తగా, విశిష్ట పండితుడిగా, లోకసభ స్పీకర్ గా, పాత తరానికి చెందిన జాతీయ నాయకులలో విశిష్ట స్థానం దక్కించు కున్నారు. అయ్యంగార్ 1891 ఫిబ్రవరి 4 న ఆంధ్రప్రదేశ్ లోని ఆధ్యాత్మిక పట్టణం తిరుపతి సమీపంలో తిరుచనూరులో జన్మించారు. తిరుపతిలోని దేవస్థానం ఉన్నత పాఠశాలలో ప్రారంభ విద్యను పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం మద్రాసుకు వెళ్లారు. మద్రాసులోని పచయ్యప్ప కళాశాల నుండి బిఎ పట్టా పొందిన తరువాత, 1913 లో మద్రాస్ లా కాలేజీ నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.1912 లో గణిత విషయ ఉపాధ్యాయుడిగా నియుక్తులై, 1915లో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. స్వల్ప వ్యవధిలో, ఒక ప్రొఫెషనల్ న్యాయవాదిగా, అసాధారణ సామర్థ్యంతో ఖ్యాతిని పొందారు. జీవనోపాధిని సంపాదించే సాధనంగా మాత్రమే న్యాయవాద వృత్తిని చూడక, భారత ప్రజల అవసరాలకు అనుగుణంగా దేశ న్యాయ వ్యవస్థను మెరుగు పరచడంలో ఆసక్తి చూపారు. అయ్యంగార్ చాలా చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రవేశించారు. తన సొంత రాష్ట్రంలోనే, బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రముఖ వ్యక్తులలో ఒకరిగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో ఉండి, పోరాడటమే లక్ష్యంగా, 1934 లో కేంద్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నప్పుడు, అయ్యంగార్ అధిక మెజారిటీతో సభకు ఎన్నికయ్యారు. వాస్తవాలు మరియు గణాంకాలతో అతని సహజమైన చర్చా నైపుణ్యాల ద్వారా, అయ్యంగార్ త్వరలోనే అసెంబ్లీలో తన వాదనా పటిమతో తనదైన ముద్ర వేశారు. మొదట వ్యక్తిగత సత్యాగ్రహ ప్రచారంలో తరువాత 1942 'క్విట్ ఇండియా ఉద్యమంలో' పాల్గొన్నందుకు 1940, 1944 మధ్య అయ్యంగార్ దాదాపు మూడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు. రాజకీయ స్వేచ్ఛ కోసం ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, సమాజంలోని అణగారిన వర్గాల, సామాజిక విముక్తి దిశగా, నిర్దేశించిన వివిధ కార్యకలాపాలలో అయ్యంగార్ పాల్గొన్నారు. అంటరాని సామర్థ్యం వంటి సామాజిక చెడులతో పోరాడటానికి గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమాల నుండి ప్రేరణ పొందిన అయ్యంగార్, హరిజనులకు ఆలయ ప్రవేశం, అంటరాని తనం నిర్మూలన కోసం ఉద్యమాలలో ముందంజలో ఉన్నారు. తరువాత, హరిజన్ సేవక్ సంఘ అధ్యక్షుడిగా తమ సామర్థ్యంలో, హరిజనుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు. ఆయన మొట్టమొదటి సారిగా చిత్తూరు మున్సిపల్ కౌన్సిల్ కు ఎన్నిక అయ్యారు. తరువాత, చిత్తూరు కో - ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ డైరెక్టర్గా ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం ఆంధ్ర ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఎంపిక అయినారు. 1946-47 మధ్య కాలంలో పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కూడా పని చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ సభ్యునిగా పని చేశారు. జి.వి.మవలంకర్‌ను రాజ్యాంగ అసెంబ్లీ (శాసనసభ) స్పీకర్గా ఎన్నుకున్న నేపథ్యంలో, అయ్యంగార్‌ను దాని డిప్యూటీ స్పీకర్గా ఎంపిక చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ స్టీరింగ్ కమిటీలో కూడా పని చేశారు. 1950-52 మధ్య కాలంలో అయ్యంగార్ తాత్కాలిక పార్లమెంటు డిప్యూటీ స్పీకర్గా కొనసాగారు. 1950 లో తాత్కాలిక పార్లమెంట్ మొదటి అంచనా కమిటీకి ఛైర్మన్గా ఎంపికయ్యారు. సమావేశాలను నైపుణ్యంగా నిర్వహించారు. అయ్యంగార్ గొప్ప, సమర్థ వంతమైన పార్లమెంటు సభ్యుడని నిరూపించు కున్నారు. పార్లమెంటరీ నిబంధనలను నిలబెట్టడానికి కట్టుబడి ఉన్నారు. 1957 లో రెండవ లోక్‌సభ ఏర్పడినప్పుడు, అయ్యంగార్ ఐదేళ్లపాటు ఆయనను స్పీకర్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్టాండింగ్ కమిటీలు, కాలింగ్ అటెన్షన్ నోటీసులు మొదలైన వాటిపై అయ్యంగార్ పద్ధతి అనుసరణీయంగా మారింది.1960 లో టోక్యోలో జరిగిన 49 వ ఇంటర్ పార్లమెంటరీ సమావేశానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నాయకుడిగా పనిచేసిన ఆయన, భారతదేశం లోని శాసనసభల ప్రిసైడింగ్ అధికారుల సమావేశాల నిర్వహణలో ఆసక్తి చూపారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో అయ్యంగార్ మూడవ సారి లోక్‌సభకు ఎన్నికైనా, బీహార్ గవర్నర్గా పనిచేయడానికి వీలుగా ఆయన సభ్యత్వానికి రాజీనామా చేశారు. దాదాపు మూడు దశాబ్దాల విశిష్ట పార్లమెంటరీ జీవితంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. రాజకీయ జీవితాన్ని విడిచిపెట్టిన తరువాత, హరిజన్ సేవక్ సంఘ్, రామ్ విలాస్ సభ, చిత్తూరు డ్రామాటిక్ అసోసియేషన్స్, కాన్స్టిట్యూషన్ క్లబ్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వరల్డ్ ఫెడరల్ గవర్నమెంట్ తదితర సామాజిక - సాంస్కృతిక, విద్యా సంస్థలతో సంబంధం కొనసాగించారు. పార్లమెంటరీ జీవితం తరువాత, తన జీవితాంతం అయ్యంగార్ ఫిలాసఫీ, సంస్కృత సాహిత్యం, భారతీయ సంస్కృతి అధ్యయనం ప్రచారం పట్ల ఆయన ఎంతో ఆసక్తి చూపారు. కొంతకాలం సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యుడిగా, రిషికుల్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్గా పనిచేశారు. భారత పార్లమెంటుపై ఒక పుస్తకాన్ని కూడా రాశారు. మతాలు ప్రధానంగా మనిషికి, మనిషికి మధ్య ఉన్న తేడాలను తొలగించడానికి, మనిషిలో సోదర భావనను పెంపొందించ డానికి తద్వారా అతన్ని ఉద్ధరించడానికి సహాయపడతాయని నమ్మారు.అయ్యంగార్ ప్రకారం, ఉన్నత కులం లేదా తక్కువ కులం వంటివి ఏవీ లేవు, కానీ ఉన్నత చైతన్యం, తక్కువ చైతన్యం మాత్రమే ఉన్నాయి, ఈ రెండింటికి పుట్టుకతో సంబంధం లేదు. పుట్టుక ప్రాతిపదికన ఆరాధన హక్కును తిరస్కరించడం దైవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరం అని నమ్మారు. ఈ నమ్మకమే హిందూ దేవాలయాల లోకి ప్రవేశించాలన్న దళితుల వాదనకు మద్దతు ఇవ్వడానికి అతన్ని ప్రేరేపించింది.బీహార్ గవర్నర్గా పూర్తి కాలం పనిచేసిన తరువాత, శేష జీవితం గడపడానికి తన స్వగ్రామమైన తిరుపతికి తిరిగి వచ్చి, అయ్యంగార్ 1978 మార్చి 19 న తన 87 వ ఏట చివరి శ్వాస తీసుకునే వరకు సేవలు అందించారు.

## సాంఘిక సంక్షేమ,బీసీ, వసతి గృహాలను పునః ప్రారంభించాలి




తొలిఅడుగు, కోడుమూరు :అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కోడుమూరు మండల సమితి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లను నిర్వహించాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. అలాగే మండలంలోని మోడల్ పాఠశాలకు రహదారి నిర్మించాలని కోరారు. మావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు వీరేంద్ర, మండల ఉపాధ్యక్షులు మునిస్వామిలు మండల నాయకులు సిద్దు, కిషోర్, తరుణ్ సాయి, మల్లి తదితరులు పాల్గొన్నారు..

## భూ రీ సర్వే పకడిబందీగా నిర్వహించాలి



తొలిఅడుగు, డోన్ పట్టణంలో ని తాసిల్దార్ కార్యాలయంలో మండల, విలేజ్ సర్వేర్లతో తాసిల్దార్ నాగమణి సమావేశం నిర్వహించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో భూములురీ సర్వే చేసేటప్పుడు చాలా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులకు సంబంధించిన సరిహద్దుల కొలతలను రైతులకు తెలియపరుస్తూ సర్వే చేయాలని తెలిపారు. ఈ సర్వేలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకునే బాధ్యత మీ పైన ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే జగదీష్, డిప్యూటీ తాసిల్దార్, సునీల్ గ్రామ సర్వేలు పాల్గొన్నారు.

## అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల్లో నకిలీ ఉత్పత్తులు



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఇ-కామర్స్ సంస్థల్లో నకిలీ ఉత్పత్తులు, ప్రామాణికత లేని ఉత్పత్తులపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) ఎట్టకేలకు దృష్టి పెట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి దిగ్గజ ఆన్‌లైన్ విక్రేతలకు చెందిన గిడ్డంగులపై బిఐఎస్ దాడులు చేసి వేలాది ధృవీకరించని ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మార్చి 7న లక్నో, గురుగావ్, ఢిల్లీలోని ఇ-కామర్స్ గిడ్డంగులపై బిఐఎస్ దాడులు నిర్వహించింది. లక్నోలోని అమెజాన్ గిడ్డంగి నుండి 215 బొమ్మలు, 24 హ్యాండ్ బ్లెండర్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని బిఐఎస్ సర్టిఫికేషన్ లేకుండా విక్రయిస్తున్నారు. ఫిబ్రవరి 2025లో గురుగావ్‌లోని అమెజాన్ గిడ్డంగిపై జరిగిన దాడిలో 58 అల్యూమినియం ఫాయిల్స్, 34 మెటాలిక్ వాటర్ బాటిళ్లు, 25 బొమ్మలు, 20 హ్యాండ్ బ్లెండర్లు, 7 పివిసి కేబుల్స్, 2 ఫుడ్ మిక్సర్లు, 1 స్పీకర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఫ్లిప్‌కార్ట్ గురుగావ్ గిడ్డంగిలో జరిపిన సోదాల్లో సర్టిఫికెట్లు లేని 534 స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు, 134 బొమ్మలు, 41 స్పీకర్లు స్వాధీనం చేసుకున్నారు. బిఐఎస్ గుర్తింపు లేని ఉత్పత్తులను ఆయా సంస్థల్లో నిరంతరం విక్రయించడంపై ఫిర్యాదులు అందిస్తోన్న నేపథ్యంలో సోదాలు చేసినట్లు సమాచారం.

## 50 శాతం రాయితీపై

# వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు ఏ ఓ



తొలిఅడుగు, అవుకు : నంద్యాల జిల్లా అవుకు మండలం నిచ్చెనమెట్ల గ్రామంలో మంగళవారం అవుకు మండల వ్యవసాయ అధికారి వి అబ్దుల్ హక్ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే బ్యాటరీ స్ప్రేయర్లు, ఫుట్ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లను 50 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు చెప్పారు. 2024-25 సంవత్సరానికి గాను రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను సరఫరా చేసేందుకు నిధులు మంజూరైనట్లు, జిల్లా నుండి రైతు సేవ కేంద్రాల వరకు వ్యవసాయ పనిముట్లు టార్గెట్ ఇవ్వడమైనదని తెలిపారు. గత ఐదేళ్గా వ్యవసాయశాఖ నుంచి సబ్సిడీ ద్వారా పరికరాలు పొందని సన్న, చిన్నకారు రైతులు అర్హులన్నారు. ఏపీ అగ్రోస్ ద్వారా వివిధ కంపెనీల నుండి వ్యవసాయ యంత్రాలు పనిముట్లు రైతులకు సప్లై చేస్తున్నారు, ఆసక్తిగల రైతులు వినియోగించుకోవాలని, మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసిందిగా రైతులను ఏఓ కోరారు.

## కుట్టు శిక్షణ - ఉచిత కుట్టు మిషను పంపిణీ పథకం దరఖాస్తు నమోదుకు చివరి తేదీ ఈ నెల 22

తొలిఅడుగు, డోన్. పేద మహిళలకు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో శిక్షణ ఇవ్వడంతోపాటు కుటు మిషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బీసీ కార్పొరేషన్‌కు బాధ్యత అప్పగించారు.. ఒక్కో నియోజకవర్గ పరిధిలో 500 మంది చొప్పున మొత్తం 7 వేల మందికి మొదటి విడతలో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వ ర్యంలో రాయలసీమ జిల్లాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ కోర్సు మొత్తం వ్యవధి 360 గంటలు. ఒక్కో మహిళ టైలరింగ్లో శిక్షణ పొందేందుకు ప్రభుత్వం రూ.21 వేలు ఖర్చు చేయనుంది.

- ఆన్‌లైన్ లో దరఖాస్తులు

స్వయం సహాయక సంఘాల పొదుపు మహిళలు, సాధారణ వనితలు ఎవరైనా అర్హులే. అభ్యర్థుల వయస్సు పరిమితి 18 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి. దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 22వ తేదీ చివరి గడువుగా నిర్ణ యించారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, చరవాణి నంబ రుతో సమీపంలోని సచివాలయం, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళాలి. అక్కడ వెబ్ సైట్ లో దర ఖాస్తు చేసుకోవచ్చు. బీసీ, కాపులతోపాటు అగ్రవర్ణాల్లోని పేదల కోటాలో కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ తదితరులు శిక్ష ణకు అర్హులు. లక్ష్యానికి మించి దరఖాస్తులు వస్తే తదుపరి దశలో శిక్షణకు వారిని పరిగణిస్తారు.కుట్టు మిషను లు ఇస్తారు.శిక్షణ పూర్తయ్యాక పరీక్ష నిర్వహించి ఉచి తంగా కుట్టు యంత్రాలు అందజేస్తారు. ఒక్కో కుట్టు యంత్రం విలువ రూ.6 వేల నుంచి రూ.7 వేల వరకు ఉంటుందని అంచనా. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తారు. నైపుణ్యాల స్థితిని తెలుసుకొనేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులో అధునాతన శిక్షణ కోసం, వారికి స్పాన్సర్ చేసేందుకు అర్హులైన అభ్యర్థులను గుర్తించనున్నారు.

- 360 గంటల పాటు శిక్షణ

ఈనెలాఖరు లేదా వచ్చే నెల నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. 45 (రోజుకు 8 గంటలు), 60 (రోజుకు 6 గంటలు), 90 రోజుల (రోజుకు 4 గంటల) పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కో మహిళ 360 గంటలపాటు శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. నిత్యం ఉదయం, సాయంత్రం ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేశారు. 75 శాతం హాజరును ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా (ముఖ ఆధారిత హాజరు) పరిగణనలోకి తీసుకుంటారు.జిల్లా, డివిజన్ కేంద్రాలతో పాటు, మండల కేంద్రాల్లోనూ శిక్షణ తరగతులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొంది స్తున్నారు. ఒక్కో కేంద్రం పరిధిలో తొలివిడతగా 40-50 మందిని ఎంపిక చేయనున్నారు.ఆసక్తి, అర్హత కలిగిన వారు వెంటనే మీ సమీప గ్రామ/వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి.

## కోడుమూరు లో వైఎస్ఆర్ విగ్రహానికి నిప్పు





తొలిఅడుగు, కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లో కోడుమూరు పట్టణంలో గల మాజీ ముఖ్యమంత్రి , దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నిప్పు పెట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహం తలపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు తెలుస్తోంది. సమాచారం తెలిసిన వెంటనే వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ప్రభాకర్, మండల కన్వీనర్ రమేష్ నాయుడు, సింగల్ విండో మాజీ ఛైర్మన్ కృష్ణా రెడ్డీ, సుబ్బారావు, గోపి, పుల్లయ్య, జగదీష్ వింబాబు, డి జె రాజు, బజారి, వెంకటేశ్వర్లు, ఈరన్న, నాగప్ప తదితరులు దగ్ధమైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పరిశీలించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డీ, కూడా మాజీ ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి అధిములపు సతీష్ కు సమాచారం ఇచ్చారు.

## కోడుమూరులో గల వైఎస్ఆర్ విగ్రహం దగ్ధం పై పోలీసులకు ఫిర్యాదు




తొలిఅడుగు, కోడుమూరు: కర్నూలు జిల్లా కోడూరు నియోజకవర్గంలో . కోడుమూరు పట్టణంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని దగ్ధం చేసిన సంఘటనపై వైఎస్ఆర్సీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం కర్నూలు రోడ్డు లోఉన్న విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహం తలపై పెట్రోల్ నైలాన్ గుడ్డతో దగ్ధం చేయటంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడుమూరు కోడుమూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై ఏపీ శ్రీనివాసులు గారికి ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన పై వెంటనే స్పందించిన కోడుమూరు ఎస్ ఐ ఏపీ శ్రీనివాసులు నేర ప్రదేశానికి వెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ పుటేజులు పరిశీలిస్తున్నారు నేరానికి పాల్పడినవారు ఎక్కడ ఉన్నా వదిలేది లేదని పేర్కొన్నారు.

## నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించిన విష్ణువర్ధన్ రెడ్డి



తొలిఅడుగు, కోడుమూరు: కర్నూలు జిల్లా కర్నూలు టౌన్ జోరాపురం 18 వ వార్డు లోని అస్లాం భాష ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం సోదరులకు పది లక్షల రూపాయలతో 1500 మందికి రంజాన్ తోఫా టిడిపి సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదిగా అందించారు కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అస్లాం భాష లాగ అందరు ఉన్నతంగా ఆలోచించి నిరుపేదలకు సహాయం చెయ్యడం చాలా మంచి ఆలోచన అని వారు అన్నారు.ప్రతి సంవత్సరం 1500 నుంచి 2000 మంది నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా వారికి పండుగ సరుకులు కిట్ అందిస్తారని తెలిపారు అలాగే మరి కొందరికి నగదు రూపంలో కూడా అందిస్తారని తెలిపారు రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలతో జరుపుకొని పండుగ రోజు అందరు సంతోషంగా జరుపుకోవాలని వారు అన్నారు కార్యక్రమంలో శబ్బీర్,మహమ్మద్ ఇషాక్, మున్నా, షఫీ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర వసతి గృహాలను పునః ప్రారంభించాలి




### డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

తొలిఅడుగు, కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లో ఈరోజు స్థానిక కోడుమూరు పట్టణంలో ఉన్న ఏఐటీయూసీ ఆఫీస్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కోడుమూరు మండల సమితి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. సొమ్మన్న జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి కోడుమూరు మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ,బీసీ, బాలుర వసతి గృహాలను పున: ప్రారంభించాలి. అదేవిధంగా కళాశాల మేనేజ్మెంట్ హాస్టల్ కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో అద్దె భవనంలో నడుతున్నారు. తక్షణమే నూతన భవనాన్ని నిర్మించాలని వారు %చీణూా% కూటమి ప్రభుత్వ ని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా మండలంలోని ఏపి మోడల్ పాఠశాలకు ప్రధాన రహదారి చాలా అంటే చాలా గుంతలమయంగా మారింది. కావున తక్షణమే నూతన రహదారిని నిర్మించాలి.మరియు పెద్ద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకొని పై చదువుల కొరకు విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతూ కర్నూలు హైదరాబాద్ నంద్యాల బెంగుళూరుకు వెళ్లి చదువుకుంటున్నారు. కావున విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను కోడుమూరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసి విద్యార్థుల కళను ఎరవేర్చలని వారు కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. మార్చి 23న భారతదేశ స్వాతంత్ర సమయోధులు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని విద్యకాషాయి కరణకు వ్యతిరేకంగా మతోన్మాద రాజకీయానికి వ్యతిరేకంగా వినూత్న రీతిలో నిర్వహించాలని విద్యార్థి యువతకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి %ూాxూఖీ% మండల అధ్యక్షులు వీరేంద్ర, మండల ఉపాధ్యక్షులు మునిస్వామి, మండల నాయకులు సిద్దు, కిషోర్, తరుణ్ సాయి, మల్లి తదితరులు పాల్గొన్నారు

## కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు

నంబూద్రిపాద్ భారతీయ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన రాజకీయవేత్త, సిద్ధాంతకర్త. దేశ చరిత్ర లో గుర్తింపు పొందిన గొప్ప కమ్యూనిస్టు నాయకులు. భారత దేశంలో కాంగ్రెసేతర సంబంధిత కమ్యునిస్టు పార్టీ పక్షాన ఎన్నికైన తొలి ముఖ్యమంత్రిగా వినుతి కెక్కారు. మార్క్సు వాద సూత్ర బద్ధు డు, విప్లవవాది, రచయిత, చరిత్ర కారుడు. మార్క్సు వాద కమ్యూని స్టు పార్టీ ఆచరణ వాదిగా, క్రియా శీలక నేతగా, 14 యేళ్ళ పాటు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన తీసుకున్న చొరవ, ముందు చూపు గల నిర్ణయాలవలనే దేశంలో ఈనాడు జాతీయ స్థాయి సంకీర్ణ ప్రభుత్వ రాజకీయాలకు భూమిక అయిందన్న మాట వాస్తవం. నంబూద్రిపాద్ కేరళలో శ్రీకారం చుట్టిన మౌలికమైన భూ సంస్కరణలు, విద్యా సంస్కరణలను అనుకరించే ప్రయత్నాలు ఈ నాటికి ఇతర భారతీయ రాష్ట్రా లలో జరుగుతూనే ఉన్నాయి. సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి ఉన్నా, భూస్వామి కుటుంబంలో పుట్టినా శ్రామిక వర్గ లక్ష్యాలకు అంకితమై శ్రామిక విప్లవ ఉద్యమంలో అగ్ర నాయకుడిగా ఎదిగారు. ఇఎంఎస్ నంబూద్రిపాద్ బహు ముఖ ప్రజ్ఞాశాలి, మార్క్సిస్టు రుషి, నిరంతర క్రియాశీలి. అవిశ్రాంత కలం యోధులు. సాహితీ విమర్శ కులు. సాంస్కృతిక సైనికుడు. పాలనా చతురులు. సిద్ధాంత, ఆచరణల సంగమం. విప్లవ మేధావి. భావితరాలకు చెరగని ఆదర్శం. ఒకనాటి భారత రాష్ట్ర పతి కెఆర్ నారాయణన్ అభివర్ణించి నట్లుగా 20వ శతాబ్దపు మహోన్నత వ్యక్తి. ఇ.ఎం.ఎస్. అనే పేరుతో ప్రసిద్ధి కెక్కిన ఏలాంకుళం మనక్కళ్ శంకరన్ నంబూద్రిపాద్, (1909 జూన్ 13 %-% 1998 మార్చి 19) 1909 జూన్ 13 నాడు, ప్రస్తుత మలప్పురం జిల్లా పెరింతాళ్ మన్న తాలూకా ఏలాంకుళం గ్రామంలోని అగ్ర బ్రాహ్మణ కుటుంబంలో జన్మిం చారు. తండ్రి పేరు పరమేశ్వరన్ నంబూద్రిపాద్. విద్యార్థి దశనుంచే శాస్త్రీయ భావాలు అలవరుచు కున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు.చిన్న వయసులోనే ఆయన వి.టి.భట్టాద్రిపాద్ మొదలయిన పెద్దవారికి చేయూతగా, కేరళ నంబూద్రి కుటుంబాలలో పాతుకు పోయిన కులవివక్ష, సాంప్రదాయ వాదం ధోరణులకు వ్యతిరేకంగా పోరాడారు. చదువుకునే రోజుల్లో భారత జాతీయ కాంగ్రెస్ సహ చర్యంతో స్వాతం త్ర్య సంగ్రామంలో తీవ్ర కృషి చేసారు. 1931 లో కాలేజీని వదిలి స్వాతం త్ర్య పోరాటంలో చేరారు. సత్యా గ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. అప్పటినుంచి ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన కాంగ్రెస్ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. కేరళలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపకుల్లో ఒకరుగా వున్నారు. 1934 లో ఆయన కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు పార్టీ అఖిల భారత ఉమ్మడి కాలంలో కాంగ్రెస్ పార్టీకి, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మార్క్సిజంతో పరిచయం చేశారు. 1936 లో కేరళలో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక బృందాన్ని ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల్లో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ కేరళలో ఒక శక్తివంతమైన కమ్యూనిస్ట్ ఉద్య మం అభివృద్ధికి పునాదులు వేశా రు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, భూస్వామ్య వ్యతిరేక పోరాటం. రెండు పోరాటాలకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. కేరళను ఏకీకృత భాషా రాష్ట్రంగా ఏర్పర్చడానికి దారితీసిన ఐక్య కేరళ ముఖ్య ప్రతిపాదకులలో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ మొట్టమొదట 1939 లో మద్రాసు ప్రొవిన్షియల్ శాసనసభకు ఎన్నికయ్యారు. కమ్యునిస్ట్ పార్టీని విస్తృత పరచడానికి ఆయన తన వాటగా వచ్చిన ఆస్తిని పార్టీకి విరాళంగా ఇచ్చాడు. అతను 1939-42 మరియు 1948-50 మధ్య అజ్ఞాతం లోకి వెళ్ళారు. ఆయన 1941 లో భారత కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీకి ఎన్నికయ్యారు. డిసెంబరు, 1950 లో సిపిఐ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెక్రటేరియట్ సభ్యునిగా పనిచేశారు. 1957 లో కేరళ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి ఎన్నిక లలో కమ్యూనిస్ట్ పార్టీ మెజారిటీ సాధించడంతో 1957 ఏప్రిల్ 5 నాడు కేరళ రాష్ట్ర ప్రథమ ముఖ్య మంత్రిగా పగ్గాలు చేపట్టి భారత దేశంలో మొట్టమొదటి కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కారు. త్వరలోనే భూ సంస్కరణల చట్టాన్ని,విద్యా చట్టాన్ని తీసుకు వచ్చారు. వివాదాస్పదమైన పరిస్థి తుల్లో 1959 లో కేంద్ర ప్రభుత్వం, భారత రాజ్యాంగం లోని 356 వ ప్రకరణం అనుసరించి రాష్ట్రపతి పాలన విధిస్తూ ఆ ప్రభుత్వాన్ని కూల్చి వేసింది. కేరళ శాసన సభకు 1960-64, తిరిగి 1970-77 కాలం లో ప్రతిపక్ష నాయకునిగా వ్యవహ రించారు.1967 లో రెండవసారి ముఖ్యమంత్రి కావడానికి నంబూద్రిపాద్ ముస్లిమ్ లీగ్ తో సహా 7 పార్టీల మద్దతు స్వీకరించారు.1964 లో సిపిఐ (ఎం) ను స్థాపించిన తరువాత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి అందులో చేరారు. 1964 లో జరిగిన అఖిల భారత మహాసభలో పార్టీలో కేంద్ర కమిటీ మరియు పార్టీ పొలిట్ బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆయన మరణం వరకు ఈ పదవిలో కొనసాగారు. 1977 లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా పదవిని చేబట్టి 1992 వరకు ఆ బాధ్యతలను నిర్వహిం చారు. అన్ని వామపక్ష, ప్రజాస్వా మ్య, లౌకిక శక్తులను సమీకరిం చడంలో ఆయన నాయకత్వం అమూల్యమైనది. ఒక తెలివైన మార్క్సిస్ట్ సిద్ధాంత కర్తగా, భారతీయ సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజం - లెనినిజం అన్వయించడంతో పాటు భారతీ య విప్లవం యొక్క వ్యూహానికి అనుగుణంగా సాగించాల్సిన, సాగించిన కృషిని ఆయన రచించారు. ఆయన వ్రాసిన పలు గ్రంథాలలో కేరళ చరిత్ర అనే పుస్తకం బహుళ ప్రాచుర్యం పొందింది.భూమి సంబంధాలు, కేరళ, సమా జం, రాజకీయాలు, మార్క్సిస్టు తత్వశాస్త్రం, సాహిత్యం మరియు చరిత్రలపై ఆయన వ్రాసిన రచనల తో ఆయన్ను దేశంలోనే గాక ప్రపంచంలోనే అత్యంత ప్రభావ వంతమైన కమ్యూనిస్టు ఆలోచనా పరులలో ఒకరిగా గుర్తించ బడ్డాయి. విశిష్ట మార్క్సిస్ట్ సూత్రవేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఆయన ముందు చూపుకు నిజాయితీ నిబద్ధతలకు కేరళ సాధించిన అభివృద్ధే తార్కాణం. ప్రజల యోజన ద్వారా కేరళలో అధికార, వనరుల వికేంద్రీకరణకు, అక్షరాస్యతా ఉద్యమానికి కృషి చేసారు. ఆంగ్ల, మలయాళ భాషల్లో అనేక పుస్తకాలు రచించిన నంబూద్రిపాద్ పత్రికా విలేఖరిగా కూడా సుపరి చితుడే. ఈ నాటికీ కేరళలో ఆయన పేరు, ఒకప్పటి ఈయన ప్రభుత్వ పనితీరుల గురించి దినదినం గొప్పగా చెప్పుకుంటూనే ఉంటారు. నంబూద్రిపాద్ 1998 మార్చి 19 న మరణించారు.

## ఆశలు రేకెత్తిస్తున్న అంతరిక్ష అంతర్జాలం

తొలిఅడుగు, డెస్క్ : మన దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అందించడానికి జియో, ఎయిర్ టెల్ టెలికాం సంస్థలు ఎలాన్ మస్క్ కంపెనీకి చెందిన స్పేస్ఎక్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరం ఉంది. మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన ఇంటర్నెట్ అందించాలంటే ప్రస్తుత సాంప్రదాయ ప్రోటోకాల్‌తో సాధ్యం కాదు. దీనికి పరిష్కారంగా ఉపగ్రహ ఆధారిత ఇంటర్‌నెట్ మాత్రమే! ఎందుకంటే దీనికి టవర్స్, కేబుల్స్ అవసరం ఉండదు. మనం ఇప్పుడు ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్‌లో కొంచెం మోడిఫికేషన్ చేసి ఈ శాటిలైట్ ఇంటర్నెట్ పొందవచ్చు. ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేని మారుమూలలో ఉన్న గిరిజన ప్రాంతాలకు ఇంటర్‌నెట్ అందుబాటులోకి వస్తుంది. అలాగే నిత్యం ప్రయాణాలు చేసేవారికి వ్యాపార సంబంధిత సమాచారాన్ని పొందడానికి, గ్రామీణ ప్రజలు అన్నిరకాల ప్రభుత్వ సేవలు పొందడానికి, అధిక వేగవంతమైన ఇంటర్నెట్ అవసరమయ్యే వ్యక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, నిర్మాణ పనులు, సాంకేతిక సమస్యల కారణంగా అంతరాయాలకు గురయ్యే భూసంబంధమైన భౌతిక అడ్డంకులకు ప్రభావితం కాదు. సవాళ్లతో కూడిన వాతావరణాలలో, అత్యవసర సమయాల్లో కూడా నిరంతరాయంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని ఆస్వాదించవచ్చు. ఆర్థిక అభివృద్ధి, విద్య, కమ్యూనికేషన్‌ను ప్రోత్సహించడంలో సాయపడుతుంది. స్థిరమైన కనెక్టివిటీ అవసరమైన సముద్ర, విమానయాన పరిశ్రమలలో కూడా ఉపగ్రహ ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది. భూమి చుట్టూ తిరుగుతున్న ఉపగ్రహాలపై ఆధారపడే ఒక రకమైన ఇంటర్నెట్ కనెక్షన్. సర్వీస్ ప్రొవైడర్లు ఇంటర్నెట్ సిగ్నల్స్ ఉపగ్రహానికి పంపిస్తారు. అవి డిష్ ద్వారా వినియోగదారులకు చేరుతాయి. అయితే ఇది మనం అనుకున్నంత సులభం కాదు. వీటికి ఎంతో సాంకేతికతతోకూడిన ఉపగ్రహాలు అవసరం. భూమధ్యరేఖకు 22,300 మైళ్ల ఎత్తులో ఉన్న జియోస్టేషనరీ ఉపగ్రహంతో తగు పరికరాల సహాయంతో భూమిపై నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్ (నాక్) అని పిలువబడే ప్రదేశంనుండి డేటాను ప్రసారం చేసి స్వీకరించవలసి ఉంటుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ సేవ సాధారణంగా వ్యక్తిగత వినియోగదారులకు భూస్థిర ఉపగ్రహాల ద్వారా అందించబడుతుంది.ఇవి సాపేక్షంగా అధిక డేటా వేగాన్ని అందిస్తాయి. కొత్త ఉపగ్రహాలు సెకనకు 506 మెగాబిట్స్ వరకు డౌన్‌స్ట్రీమ్ డేటా వేగాన్ని సాధించడానికి 'క్యు' (కెయు) బ్యాండ్‌ని ఉపయోగిస్తాయి. అంతరిక్షంలో ఒక నిర్దిష్ట బిందువు వద్ద ఉపగ్రహాన్ని భూమి నుండి కదలకుండా కనిపించే కక్ష్యలో ఉంచడం వలన ఉపగ్రహం భూమిచుట్టూ ఒక కక్ష్యను ఖచ్చితంగా 24 గంటల్లో పూర్తి భ్రమణం చేస్తుంది. ఉపగ్రహం ద్వారా పంపబడిన సమాచారం కాంతి వేగంతో అంటే సుమారు సెకనుకు 1,86,000 మైళ్ళతో నాలుగు సార్లు ప్రయాణించాలి. అంటే కంప్యూటర్ నుండి ఉపగ్రహానికి, ఉపగ్రహం నుండి నాక్ లేదా ఇంటర్నెట్‌కు, అక్కడ నుండి ఉపగ్రహానికి, చివరకు ఉపగ్రహం నుండి కంప్యూటర్‌కు తిరిగి వెళ్ళాలి. ఈ మొత్తం ప్రయాణాన్ని పూర్తి చేయడానికి పట్టే సమయాన్ని జాప్యం అంటారు. ఇది దాదాపు అర సెకను. ఉపగ్రహ ఇంటర్నెట్ వేగం సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ లేదా ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్‌ల వలే వేగంగా ఉండకపోవచ్చుగానీ భూమి మీద చాలా ప్రాంతాన్ని కవర్ చేస్తుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రధాన లోపాలలో ఒకటి జాప్యం. ఇది వినియోగదారు పరికరం అంతరిక్షంలో ఉపగ్రహం మధ్య డేటా సిగ్నల్‌లను ప్రసారం చేయడంలో ఆలస్యాన్ని సూచిస్తుంది. సంకేతాలు భూమి, ఉపగ్రహాల మధ్య చాలా దూరం ప్రయాణించాలి. ముఖ్యంగా జియోస్టేషనరీ ఎర్త్ ఆర్బిట్ (జియో) ఉపగ్రహాలతో గుర్తించదగిన జాప్యాలు ఏర్పడతాయి. బ్యాండ్‌విడ్త్ పరిమితులు ఇంటర్నెట్ కనెక్షన్ సామర్థ్యం, వేగాన్ని ప్రభావితం చేస్తాయి. వర్షం, మంచు, ఇతర వాతావరణ పరిస్థితులు సిగ్నల్ ప్రసారానికి అంతరాయం కలిగించవచ్చు. దీని వలన సిగ్నల్ నష్టం లేదా డేటా రేట్లు తగ్గుతాయి. ఉపగ్రహాలకు స్పష్టమైన లైన్- ఆఫ్-సైట్ ఉన్న ప్రాంతాలలో ఉపగ్రహ ఇంటర్నెట్ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. ఇది జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలలో లేదా అడ్డంకిగా ఉండే భూభాగాలు ఉన్న ప్రాంతాలలో సవాలుగా ఉంటుంది. ఈ పద్ధతిలో ఇంటర్నెట్ కోసం వేలాది ఉపగ్రహాలను ప్రయోగించడం వల్ల అంతరిక్ష శిథిలాలు ఢీకొనే అవకాశం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఉపగ్రహాలు జామింగ్, హ్యాకింగ్, ఇతర సైబర్ దాడులకు గురవుతాయి. ఇవి ఇంటర్నెట్ కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఉపగ్రహాల విస్తరణల సంఖ్య పెరగడం వలన పరిమిత రేడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రం కోసం పోటీ తీవ్రమవుతుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అమలు చేయడానికి అయ్యే అధిక వ్యయం లాంటివి పరోక్షంగా వినియోగదారు అనుభవాన్ని ప్రభావితం చేస్తాయి.కార్యాచరణ అడ్డంకులను కలిగిస్తాయి. వీటిని అధిగమించడానికి ఉపగ్రహ ఇంటర్నెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి డిజిటల్ అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి వినూత్న పరిష్కారాలు, నియంత్రణ అమరిక సాంకేతిక పురోగతులు అవసరం. జాప్యాన్ని నివారించి ఇంటర్నెట్ వేగం విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు చిన్న మరింత కాంపాక్ట్ పరికరాలను వినియోగదారులకు అందిస్తున్నారు. వీటికి మోడెమ్, వైర్‌లెస్ రౌటర్, నెట్‌వర్క్ కేబుల్‌తో మాత్రమే అవసరం. భవిష్యత్తులో ఇది చౌకగా అందించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తాయని ఆశిద్దాం.

## తప్పుడు సమాచారంతో ముప్పు

తొలిఅడుగు, డెస్క్ : ఆధునిక టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. దాన్ని మంచికి వాడుకుంటే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు. చెడుకు వాడుకుంటే ఆ ఫలితాలన్నే ఎదుర్కోవాల్సి వస్తుంది. మానవ సంబంధాలు, సమాజ ప్రగతి, సామాజిక విలువలు, ఆర్థిక సమానతలతో మానసిక దృఢత్వాన్నిపెంపొందించుకున్నప్పుడే ఆధునిక టెక్నాలజీకి సార్థకత. కానీ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో నిజం చెప్పులేసుకోక ముందే- ఫేక్ న్యూస్ ప్రపంచాన్నే చుట్టేస్తుంది. అలా సామాజిక మాధ్యమాల్లో ఫేక్‌న్యూస్ శరవేగంగా వ్యాపిస్తూ పెత్తనం చెలాయిస్తుంది. భారత్‌లో అసత్య ప్రచారం డీప్ ఫేక్ వీడియోల (ప్రసిద్ధ వ్యక్తుల చిత్రాలు, వీడియోలను చూపుతూ, వారు చెప్పినట్లుగా తప్పుడు సమాచారాన్ని కృత్రిమమేధతో వ్యాప్తిచేయడం) సమస్య తీవ్రమవుతోంది. ఎంతలా అంటే తప్పుడు సమాచారమే నిజం అనే రీతిలో ప్రచారం చేయడం బాగా పెరిగిపోయింది. ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాలు ఇందుకు వేదికలవుతున్నాయి. ఫలానా కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెడితే అధిక ప్రతిఫలం వస్తుందంటూ ప్రసిద్ధ వ్యాపారవేత్తలు, చివరకు ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారంటూ! రాజకీయ నాయకులు, సినిమా నటీనటులు, వ్యాపారవేత్తలు ఇలా అనేకమంది ప్రముఖులను అపఖ్యాతిపాలు చేసేలా! వారే చెప్పారనేలా సృష్టించబడతాయి. అంతేకాదు అబద్ధాల్ని నిజాల పక్కన నిర్భయంగా నిలబెట్టేస్తున్నారు. ఎవరికో, ఎవరితోనో అక్రమ సంబంధాలు అంటగడుతూ, మచ్చలేని వ్యక్తుల్ని కించపరుస్తారు. ఘన విజయాలు కూడా తేలికచేసి చూపడం, మాట్లాడడం పెరిగిపోతోంది. ఇలాంటి విపరీత ప్రవర్తనలు సామాజిక మాధ్యమాలకు వేదికగా మారుతున్నాయి. వ్యక్తుల సమూహమే సమాజం. వ్యక్తులు ఉన్నత స్థాయికి సామాజిక విలువలతో చేరు సమాజం ప్రగతి వైపు ప్రయాణిస్తుంది. ఎదుటి మనిషి ఓ ఎత్తుకు చేరుకున్నప్పుడు ఆ స్ఫూర్తితో మనం అంతటి స్థాయిని అందుకోవాలని ఆరాటపడడంలో తప్పులేదు. అలాంటి ప్రయత్నమేదీ లే(చేయ)కుండా బురద జల్లో, రాళ్లు విసిరో మనకంటే ఓ మెట్టు కిందికి లాగాలనుకోవడం ముమ్మాటికీ అనైతికం. ఇలాంటి తీరు సమాజానికి శ్రేయస్కరం కాదు. ఆధునిక టెక్నాలజీ సాయంతో రూపొందుతున్న ఫేక్, డీప్ ఫేక్ వీడియోలు, ఎఐ డీప్‌ఫేక్ వీడియోల ఫోటోలు మార్ఫింగ్‌తో ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు, సినీ తారల వ్యక్తిగత జీవితాలను బజార్ కీడ్చడంతో కుటుంబాలు మానసిక ఆవేదనకు లోనవుతున్నారు.సమాజాన్ని వక్రమార్గం పట్టిస్తున్నాయి. ఇలాంటి వేళ తక్షణమే వీటి నిరోధానికి మార్గాలు అన్వేషించాలంటూ ప్రభుత్వాలపై ఒత్తిడి అధికమవుతుంది. ఈ సమస్యపై ఐఎస్‌బి (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్), సైబర్ పీస్ అనే సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం అనేక వివరాలు వెలుగులోకి వచ్చాయి. అసత్య ప్రచారం 77.4% సామాజిక మాధ్యమాల ద్వారానే ప్రచారంలోకి వస్తోంది. అందులో ఎక్స్ ద్వారా 61%, ఫేస్‌బుక్ ద్వారా 34% అసత్య ప్రచారం ప్రజల్లోకి వెళ్తుంది. వార్తలు, సమాచారం కోసం సామాజిక మాధ్యమాలను చూస్తున్నవి నియోగదారుల సంఖ్య దాదాపు 74.89 శాతానికి చేరింది. అందులోనూ 68.21% మంది వీడియో సమాచారాన్ని ఇష్టపడుతున్నారు. తప్పుడు వార్తల ప్రభావానికి లోనయ్యే వారిలో 18-24 సంవత్సరాల యువత అధికంగా ఉంటోంది. వీరిలోనూ తక్కువ ఆదాయాలు గల కుటుంబ సభ్యులు, తక్కువ విద్యార్హతలు గల యువతీ యువకులే ఎక్కువ. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతున్న తప్పుడు వార్తల్లో రాజకీయ రంగానికి సంబంధించినవి 46% ఉంటున్నాయి. సాధారణ అంశాలు, మత సంబంధ విషయాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ఫేక్ మనుషులతో, ఫేక్ సమాచారంతో, ఫేక్ వీడియోలతో తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందనేది ఈ నివేదిక సారాంశం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు వార్త (ఫేక్ న్యూస్), పూర్తిగా తప్పు లేదా పూర్తిగా నిజం కాని సమాచారాన్ని ఫేక్ న్యూస్ అంటారు. అది ఎక్కడి నుంచి వస్తుందో, ఎవరు పంపుతున్నారు స్పష్టంగా వెల్లడికాదు. ఏదో ఒక ఐడి నుంచి వచ్చి సోషల్ మీడియాలో చలామణి అవుతుంది. ఐడి కూడా ఫేక్‌దే కావచ్చు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా లో ప్రచారంలోకి తెస్తున్నారు. తద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చూపిస్తున్నారు. ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించి ఇటువంటి అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అది తప్పుడు వార్త అనే అనుమానం రానంత పకడ్బందీగా ఈ వ్యవహారాన్ని నడిపిస్తారు. సోషల్ మీడియా వేదికలన్నింటిలోనూ దీన్ని వైరల్ చేస్తారు. తప్పుడు సమాచారం ఫేక్ న్యూస్ వీడియోల వల్ల రాజకీయ పార్టీ(నాయకు)ల జయాపజయాలను, ప్రవర్తనను ప్రభావితం చేస్తోంది. వ్యాపార దిగ్గజాలు, సినీ ప్రముఖులు, పాలక ప్రతిపక్షాలు, మాన్యులు, సామాన్యులు ఇలా ఎంతో మంది సమాజంలో ఇబ్బందులు పడుతున్నారు. ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలియక తల్లడిల్లిపోతున్నారు. అంతెందుకు మన రాష్ట్ర రాజధానిలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి, తన తోటి విద్యార్థిని ఫోటోలను మార్ఫింగ్ చేసి నాతో ఒంటరిగా గడపాలని లేదంటే? సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఉదంతాలను చూస్తుంటే.. టెక్నాలజీ ఎవరికోసం ఎందుకు వచ్చిందో ఇలా టెక్నాలజీని విచక్షణ కోల్పోయి దుర్వినియోగం చేస్తున్న తీరు అమానుషం. టెక్నాలజీని మంచికోసం ఉపయోగించాలి గాని సమాజ విలువలు తగ్గించే చర్యలు మంచిది కాదు. ఆధునిక నాగరికత ముసుగు వేసుకున్న సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ సామాజిక రుగ్మతను నిరోధించడానికి సమష్టి కృషి ఎంతో అవసరం.సైబర్ సెక్యూరిటీ చర్యలను బలోపేతం చేయడంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి, ప్రజలు కూడా సమష్టి బాధ్యతతో వ్యవహరించాలి. అసత్యాల ప్రచారాన్ని అడ్డుకునేందుకు కఠిన చర్యలకు పూనుకోవాలి. సాంకేతిక పరిష్కారాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రచార సాధనాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపొందించాలి.

## కీరదోస జ్యూస్‌తో శరీరంలో జరిగే మార్పులు..

తొలిఅడుగు, హార్ట్ ఎటాక్‌లు కూడా మన దరిచేరవు. కీరదోసలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా అజీర్ణం,గ్యాస్, మలబద్ధకాన్ని పోగొడుతుంది. అదేవిధంగా కీరలోని విటమిన్ సి మన ఇమ్యూనిటీని కూడా బాగా పెంచుతుంది. వ్యాధులు మన దరి చేరకుండా ఉంటాయి. శరీరానికి ఎంతో రిలాక్సేషన్ ఇస్తుంది. దీంతో నిద్రలేమి సమస్యల నుంచి బయటపడొచ్చు. ఇందులోని పొటాషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. కీరదోస ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనితో ఎక్కువ సేపు ఆకలి కాకుండా ఉంటుంది. కీరదోసలోని పుష్కలమైన పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉండటంతో రక్తపోటుతో బాధపడేవారికి ఇది చక్కని ఆహారం. రోజూ కప్పు కీరదోస రసం తాగితే మేని నిగారింపు సంతరించుకుంటుంది. కీరదోసలో విటమిన్- ఎ, సిలు పుష్కలంగా లభిస్తాయి. కీరదోస జ్యూస్ మంచి డిటాక్స్ డ్రింక్‌లా కూడా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం పరగడుపునే ఈ జ్యూస్ తాగితే శరీరంలోని వ్యర్థాలన్నీ సులభంగా బయటికి పోతాయి. శరీరం శుభ్రంగా మారుతుంది. అనేక వ్యాధుల నుంచి మనకు రక్షణగా ఉంటుంది. కీరదోస జ్యూస్ ప్రతిరోజు తాగడం వల్ల శరీరంలో ఉండే అధిక కొవ్వు కరుగుతుంది. బరువు కూడా తొందరగా తగ్గుతారు. పొట్ట భాగంలో ఉన్న కొవ్వు కూడా ఇట్టే కరిగిపోతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఊబకాయులకు కీరదోస జ్యూస్ చాలా ఉపయోగకరం. కాబట్టి ప్రతిరోజు దీన్ని తీసుకుంటే మంచిది. అంతేకాకుండా వేసవి తాపాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ బారిన పడకుండా కాపాడుతుందని వైద్య నిపుణులు అంటున్నారు. కీరదోసలో విటమిన్ కె అధికంగా ఉండటం వల్ల గాయాలు అయిన వెంటనే రక్తస్రావం కాకుండా రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. కీరదోసలోని మెగ్నీషియం నిద్రబాగా పట్టేలా చేస్తుంది. శరీరానికి ఎంతో రిలాక్సేషన్ ఇస్తుంది. దీంతో నిద్రలేమి సమస్యల నుంచి బయటపడొచ్చు. ఇందులోని పొటాషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది.

# వేడి నీరు ఆరోగ్యానికి మంచిదే!



తొలిఅడుగు, వేడి నీరు తాగడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను అందిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. శరీరంలో విషపదార్థాలను తొలగించేందుకు వేడి నీరు ఎంతో మేలు చేస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గించి, రక్తప్రసరణ మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుంది. కానీ ఎక్కువ వేడి నీరు తాగడం కొన్ని సమస్యలు కలిగించవచ్చు. వేడి నీరు తాగడం ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుంది. ఇది శరీరాన్ని శుభ్రపరచడంలో, జీవక్రియను వేగవంతం చేయడంలో, ఇతర ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. వేడి నీరు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. చల్లని నీరు వల్ల కడుపులో కొంచెం గడబిడ్లు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. కానీ వేడి నీరు ఆ సమస్యలను తగ్గిస్తుంది. దీని వల్ల శరీరానికి పోషకాలు త్వరగా అందుతాయి. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పరిశోధనల ప్రకారం వేడి నీరు జీవక్రియను వేగవంతం చేస్తుంది. అది శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. కొంతమంది నిపుణుల మాటల ప్రకారం వేడి నీరు తాగితే ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయట. దీంతో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. వేడి నీరు శరీరంలోని విషపదార్థాలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. వేడి నీరు తాగడం వల్ల రక్తనాళాలు విస్తరించి, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీని వలన శరీర కండరాలు సడలిపోయి, శరీరంలో తగినంత రక్త ప్రసరణ ఉంటుంది. కండరాల నొప్పులు తగ్గడానికి వేడి నీరు మంచిదని అంటారు. వేడి నీరు తాగడం వల్ల శ్వాస సంబంధ సమస్యలు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఊపిరితిత్తులలో సర్ది లేదా శ్లేష్మం ఉన్నప్పుడు వేడి నీరు తాగడం వల్ల అది త్వరగా బయటకు వస్తుంది. ఇది శ్వాసనాళాలను శుభ్రపరచడంలో కూడా సహాయపడుతుంది. వేడి నీరు తాగడం వల్ల శరీరం నుండి మలినాలు, విషపదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. గోరువెచ్చని నీరు మంచి డీటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. వేసవిలో వేడి నీరు తాగడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. చెమట వల్ల శరీరంలోని మలినాలు బయటకు వస్తాయి. ఇది చర్మాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. అలాగే వేడి నీరు తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది కొంతవరకు శరీరాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే వేడి నీరు ఎక్కువగా తాగితే కొందరికి కొన్ని సమస్యలు రావచ్చు. చాలా వేడి నీరు తాగడం వల్ల కడుపులో మంట, అజీర్ణం, అల్సర్లు వంటి సమస్యలు కలగవచ్చు. అందుకే గోరువెచ్చని నీటిని తాగడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# చియా సీడ్స్ వాటర్ తాగుతున్నారా..?



తొలిఅడుగు, ఇది మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. చియా సీడ్స్ తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ సంగ్రహణ మందగిస్తుంది. దాంతో బ్లడ్ షుగర్ ఒకేసారి పెరగడం ఉండదు. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌లో కీలకంగా ఉపయోగపడుతుంది. డయాబెటిస్ నియంత్రిస్తుంది. చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు, ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. నీళ్లలో చియా సీడ్స్ నానబెట్టడం వల్ల జెల్‌లా ఏర్పడుతుంది. ఇది మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. చియా సీడ్స్ తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ సంగ్రహణ మందగిస్తుంది. దాంతో బ్లడ్ షుగర్ ఒకేసారి పెరగడం ఉండదు. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌లో కీలకంగా ఉపయోగపడుతుంది. డయాబెటిస్ నియంత్రిస్తుంది. చియా గింజలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి. చియా సీడ్స్‌లో ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు ఆకలేయదు. అర్ధరాత్రి ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినడాన్ని ఆపుతుంది. ఫలితంగా బరువు నియంత్రణకు దోహదం చేస్తుంది. చియా సీడ్స్‌లో ఫైబర్ అత్యధికంగా ఉంటుంది. దాంతో గట్ హెల్త్ మెరుగుపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపర్చి మలబద్ధకం సమస్య లేకుండా చేస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే ట్రిప్టోఫాన్ అనే ఎమైనో ఆసిడ్ సెరిటోనిన్, మెలానిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. ఫలితంగా మంచి నిద్ర పడుతుంది. చియా విత్తనాలు చిన్నవిగా ఉండవచ్చు, కానీ అవి పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యం నుండి ఎముకలను బలోపేతం చేయడం, రక్తంలో చక్కెర నిర్వహణ వరకు ప్రతిదానినీ మెరుగుపరుస్తాయి. చియా గింజలు ఖనిజాలకు గొప్ప మూలం. ఇవి ఎముకల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం ఉంటాయి. 25 గ్రాముల చియా విత్తనాలలో దాదాపు 158 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది, ఇది ఒక గ్లాసు పాలలో ఉన్నంత. చియా విత్తనాలలో పాలీ-అన్‌శాచురేటెడ్ కొవ్వు పదార్థాలు ఉంటాయి. ఇది కాకుండా, ఇందులో చాలా ఫైబర్ ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల దీన్ని తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చియా గింజలు, చియా పిండి కూడా అధిక రక్తపోటు ఉన్నవారిలో రక్తపోటును తగ్గిస్తాయి.


## పుదీనా తింటే ఇన్ని లాభాలా..?



తొలిఅడుగు, పుదీనా వాసన చూస్తేనే మూడ్ రిఫ్రెష్ అవుతుంది. వంటల్లో మంచి రుచి, వాసన కోసం చాలా మంది పుదీనాను ఎక్కువగా వాడుతుంటారు. పుదీనా వంటల రుచిని పెంచడానికే కాదు..పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ కొన్ని పుదీనా ఆకులు తినటం వల్ల పుట్టెడు లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. అందుకే పుదీనాను ఆయుర్వేదంలో ఔషధ మూలికగా పిలుస్తారు. ఉబ్బసం, తలనొప్పి, నోటికి సంబంధించిన సమస్యలకు పుదీనా బెస్ట్ హోం రెమిడీగా పనిచేస్తుంది. పుదీనా ఆకులు జీర్ణక్రియను మెరుగుపరచి అజీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. పుదీనాలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పుదీనా ఆకులలో ఉండే యాంటీబాక్టీరియల్ గుణాలు చర్మ సమస్యలను తగ్గించేందుకు సహాయపడతాయి. పుదీనా ఆకులు కొవ్వు కరిగించేందుకు ఉపయోగపడతాయి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. రోజూ పుదీనా తినడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది, నోటిని తాజాగా ఉంచుతుంది. పుదీనా వాసన మెదడుకు శాంతిని కలిగించి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ పుదీనా ఆకులు తినడం శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాబట్టి ఏదో ఒక విధంగా దీన్ని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. పుదీనాలో యాంటీఆక్సిడెంట్లు, మెంథాల్, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఎంజైమ్‌లు ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఇవి సహాయపడతాయి. పుదీనా ఆకులను నమలడం వల్ల నోరు శుభ్రపడుతుంది. దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

పుదీనాలో ఉన్న నూనెలు యాంటీ బ్యాక్టీరియల్, క్రిమినాశక ప్రభావాలను కలిగి ఉండటం వల్ల జీర్ణాశయాన్ని శాంతపరుస్తూ ఆమ్లత్వం, అపానవాయువులను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది ఊపిరితిత్తులలో ఉన్న శ్లేష్మాన్ని బయటకు పంపి సులభంగా ఊపిరి పీల్చుకోవాటానికి దోహదం చేస్తుంది. అయితే పుదీనాను అధిక మోతాదులో తీసుకుంటే ఊపిరితిత్తుల వాయు మార్గాల్లో మంట పుట్టవచ్చు. పుదీనాను తరచూ తీసుకోవడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. పుదీనాలో ఉండే బ్యాక్టీరియాలను సంహరించి, శోథను తగ్గించే పదార్థాలు చర్మంపై ఉన్న మొటిమలను నివారించడంలో సహాయపడతాయి. దీనితో పాటు అధిక మొత్తంలో ఉన్న సలిసిలిక్ ఆమ్లం చర్మాన్ని లోపలి నుంచి శుభ్రపరుస్తుంది. అలాగే, ఇందులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు మలిన పదార్థాలను తొలగిస్తాయి. పుదీనా చర్మంలోని తేమను సంరక్షించి, మృత కణాలను తొలగించి, స్వేద రంధ్రాల నుంచి మలినాలను బయటకు పంపడం వల్ల చర్మం ప్రకాశవంతంగా, బిగుతుగా మారుతుంది.

# ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడుతున్నారా..?



తొలిఅడుగు, ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకంపై అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దీని వాడకంతో పోషకాలు తగ్గిపోవడం, డయాబెటిస్, క్యాన్సర్ వంటి ప్రమాదాలు పెరగవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. కాబట్టి ఆరోగ్యకరమైన మార్గాలైన ప్రెషర్ కుక్కర్, మట్టి పాత్రల్లో బియ్యం వండటం ఉత్తమం. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకం చాలా మందికి సులభతరం అయింది. ముఖ్యంగా వంట గురించి పెద్దగా తెలియని వారు దీన్ని ఉపయోగించడం ద్వారా తేలికగా అన్నం వండుకోగలరు. తక్కువ సమయంలో బియ్యం సిద్ధం చేయాలనుకునే వారికి ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ ఒక సరైన ఎంపికగా భావించవచ్చు. కానీ దీని వాడకంపై అనేక సందేహాలు, అపోహలు ప్రజల్లో ఉన్నాయి. ముఖ్యంగా ఆరోగ్య నిపుణులు ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకంపై ఏం చెబుతున్నారో తెలుసా..? వారు చెబుతున్న దాని ప్రకారం ఈ కుక్కర్‌లో వండిన బియ్యం తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయనే ఉద్దేశ్యం ఉంది. డయాబెటిస్ ప్రమాదం పెరగడం, శరీరానికి అవసరమైన పోషకాలు తగ్గిపోవడం వంటివి. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో వండిన బియ్యం తినడం శరీరానికి సరైన పోషణ అందించకపోవడంతోపాటు రోగ నిరోధక శక్తిని తగ్గించే అవకాశాలు ఉన్నాయి. రైస్ కుక్కర్‌లో బియ్యం వండేటప్పుడు కొన్ని ప్రమాదకరమైన రసాయనాలు విడుదల అవుతాయట. రైస్ కుక్కర్ తయారీలో వాడిన అల్యూమినియం పాత్రలు వంటకు పూర్తిగా సురక్షితం కాదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ రసాయనాలతో కలసిన ఆహారం తినడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు రావడమే కాకుండా కాలక్రమంలో ఆరోగ్యానికి మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకంపై మరొక ముఖ్యమైన ఆందోళన క్యాన్సర్ ప్రమాదం. ఈ కుక్కర్‌లో వండిన ఆహారాన్ని తరచుగా తీసుకుంటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. రైస్ కుక్కర్ వాడకం వల్ల రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బియ్యం రుచికరమైనదిగా అనిపించినప్పటికీ దీని ఆరోగ్యపరమైన ప్రభావాలు గణనీయంగా ఉంటాయి. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకంపై ఉన్న ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైస్ కుక్కర్‌కు బదులుగా ప్రెషర్ కుక్కర్ లేదా మట్టి పాత్రలను వాడటం ఆరోగ్యకరమైన మార్గం. ప్రెషర్ కుక్కర్‌లో వండిన బియ్యం త్వరగా సిద్ధం కావడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది. అదే విధంగా మట్టి పాత్రలో బియ్యం వండితే అది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా అనుకూలంగా ఉంటుంది. తక్కువ నాణ్యత గల ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లను వాడితే మరింత హానికరమైన పరిస్థితులు ఏర్పడవచ్చు. దీన్ని తరచుగా వాడటం గుండెకు హానికరం కావచ్చని కూడా నిపుణులు చెబుతున్నారు. అందువల్ల వీలైనంత వరకు ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకాన్ని తగ్గించడం మంచిదంటున్నారు. బియ్యం వండడానికి ఆరోగ్యకరమైన మార్గాలు ఉపయోగించడం, ముఖ్యంగా ప్రెషర్ కుక్కర్ లేదా మట్టి పాత్రలను వాడటం ఉత్తమం.

# ఆకాశం దర్శకుడి చేతికి నాగార్జున వందో సినిమా!



తొలిఅడుగు, శతచిత్రాలకు నాగార్జున దగ్గరగా ఉన్నారు. కౌంట్ పరంగా కుబేరనే వందో సినిమా అంటున్నారు కానీ క్యామియోలు, స్పెషల్ రోల్స్, కొన్ని నిముషాలు మాత్రమే కనిపించే అప్పీయరెన్సులు అన్నీ కలుపుకుంటే ఈ మార్కు ఆల్రెడీ దాటిపోయినట్టే. కానీ ఫైనల్ గా నాగ్ ఏమంటారో చెబితే కానీ ఈ నెంబర్ పట్ల క్లారిటీ రాదు. లేటెస్ట్ గా వినిపిస్తున్న అప్డేట్ ప్రకారం నాగ్ హండ్రెడ్ మూవీని తమిళ దర్శకుడు కార్తీక్ చేతికి ఇవ్వొచ్చట. నిజానికి టాక్ నెలల క్రితమే వచ్చింది కానీ నాగార్జున ఫైనల్ నెరేషన్ పట్ల అంత సంతృప్తి వ్యక్తం చేయకపోవడంతో లీక్ దగ్గరే ఆగిపోయింది. తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం.ఇంతకీ కార్తీక్ ఎవరంటే 2022 అశోక్ సెల్వన్ హీరోగా నటించిన 'నితం ఒరువానం' అనే సినిమా ద్వారా దర్శకత్వ డెబ్యూ చేశాడు. రీతూ వర్మ, అపర్ణ బాలమురళి, శివాత్మిక రాజశేఖర్ హీరోయిన్లుగా నటించారు. తమిళంలో విమర్శకులు మెచ్చుకున్నారు కానీ తెలుగు డబ్బింగ్ 'ఆకాశం' పేరుతో రిలీజ్ చేస్తే ఆడలేదు. అసలిది వచ్చిన విషయమే చాలా మంది ప్రేక్షకులకు తెలియదు. తర్వాత అతను గ్యాప్ తీసుకున్నాడు. ప్యాన్ ఇండియా బడ్జెట్ తో యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో అన్ని ఎలిమెంట్స్ ఉండేలా స్టోరీ సిద్ధం చేశారట. ఇటీవలే కూలి షూటింగ్ బ్రేక్ లో జరిగిన చర్చలో నాగార్జున సానుకూలంగా స్పందించినట్టు వినిపిస్తోంది. నిజానికీ వందో సినిమా గాడ్ ఫాదర్ ఫేమ్ మోహన్ రాజాకు దక్కాల్సింది. తండ్రి కొడుకులు నాగార్జున, అఖిల్ ప్రధాన పాత్రల్లో ఆయనో సబ్జెక్టు తయారు చేసుకున్నాడని ఆ మధ్య వినిపించింది.

# శంకర్ దెబ్బకు లైకా ఔట్ ?



తొలిఅడుగు, లైకా ప్రొడక్షన్స్.. సౌత్ ఇండియాలో అతి పెద్ద నిర్మాణ సంస్థల్లో ఒకటి. 'కత్తి' లాంటి బ్లాక్ బస్టర్ మూవీతో ఆ సంస్థ కోలీవుడ్లోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత మరెన్నో భారీ చిత్రాలను నిర్మించింది. కానీ ఆరంభంలో లైకా సంస్థకు బాగానే కలిసొచ్చింది. కానీ తర్వాతే వరుసగా సినిమాలు తేడా కొట్టడం మొదలైంది. పెద్ద పెద్ద బడ్జెట్లు పెట్టి తీసిన సినిమాలేవీ వర్కవుట్ కాలేదు. ముఖ్యంగా లెజెండరీ డైరెక్టర్ శంకర్.. లైకాను కొట్టిన దెబ్బ అలాంటిలాంటిది కాదు. ముందుగా ఆయన దర్శకత్వంలో లైకా వాళ్లు ఏకంగా 500 కోట్ల బడ్జెట్ పెట్టి తీసిన '2.0' వర్కవుట్ కాలేదు. 2018లోనే అంత బడ్జెట్ అంటే మామూలు విషయం కాదు. ఆ సినిమా ఉన్నంతలో బాగానే ఆడినా ఓవర్ బడ్జెట్ వల్ల లైకాకు నష్టాలు తప్పలేదు. మధ్యలో వేరే సినిమాలు కూడా వరుసగా ఫెయిలయ్యాయి. ఇలాంటి టైంలో 'ఇండియన్-2'ను మొదలుపెట్టిన లైకా.. ఈ సినిమా రిలీజయ్యే టైంకి మొత్తంగా మునిగిపోయింది. విపరీతంగా ఆలస్యం కావడం, రెండు పార్ట్‌లుగా తీయడంలో బడ్జెట్ హద్దులు దాటిపోయింది. 'ఇండియన్-2' బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ కాగా.. 'ఇండియన్-3' అసలు విడుదలకే నోచుకునేలా లేదు. దీని కంటే ముందు వచ్చిన రజినీకాంత్ మూవీ 'లాల్ సలామ్', లేటెస్ట్ రిలీజ్ 'విడాముయర్చి' కూడా లైకా కొంప ముంచేశాయి. 'విడాముయర్చి' ఓ హాలీవుడ్ మూవీని కాపీ కొట్టి తీసిన సినిమా కావడం, నిర్మాణ సంస్థ కాపీ రైట్ కేసు వేయడంతో సెటిల్మెంట్ కోసం భారీగా డబ్బులు ఇవ్వాల్సి వచ్చింది. ఈ సినిమా ఏమో డిజాస్టర్ అయింది. ఇంకేముంది లైకా కోలుకోలేకపోయింది. వేరే సినిమాల ప్రభావం కూడా ఉన్నప్పటికీ ప్రధానంగా శంకర్‌తో తీసిన సినిమాలే లైకా మునిగిపోవడానికి ప్రధాన కారణం. ఇప్పుడు పరిస్థితి ఎంత వరకు వచ్చిందంటే.. తన చేతిలో ఉన్న సినిమాలను వేరే సంస్థలకు అప్పగించేసి మొత్తంగా తమ బేనర్‌ను షట్ డౌన్ చేయడానికి లైకా అధినేత సుభాస్కరన్ రెడీ అయిపోయారట. ఆయనకు విదేశాల్లో భారీ వ్యాపారాలు ఉన్నాయి.

# దిల్ రుబా దెబ్బకు 'కె ర్యాంప్' చెకింగ్



తొలిఅడుగు, ఇటీవలే విడుదలైన దిల్ రుబా కిరణ్ అబ్బవరంకు పెద్ద షాకే ఇచ్చింది. ముందు రోజు సాయంత్రం ప్రీమియర్ షో నుంచే నెగటివ్ టాక్ బయటికి వచ్చేయడంతో వాస్తవాన్ని అర్థం చేసుకున్న టీమ్ ఆ తర్వాత అనవసర ఆర్భాటాలు, బాణాసంచా కాల్చడాలు లాంటివి చేయకుండా సైలెంట్ అయిపోయింది. కనీసం పది కోట్లయినా వసూలు చేస్తుందనుకుంటే అందులో సగం కూడా తేలేని పరిస్థితి ఉండటంతో దాని ప్రభావం మార్కెట్ మీద ఎంత ఉంటుందనే దాని గురించి తర్వాతి నిర్మాతలు ఆందోళన చెందడం సహజం. నెక్స్ట్ నిర్మాణంలో ఉన్నది కె ర్యాంప్. ఇటీవలే అఫీషియల్ గా ప్రకటించారు. కేరళ కాలేజీ బ్యాక్ డ్రాప్ లో మంచి యూత్ ఫుల్ కంటెంట్ తో క్రేజీ రొమాన్స్ కూడా దట్టించారని దీని గురించి ఇన్ సైడ్ టాక్ ఉంది. రెగ్యులర్ షూటింగ్ ఇంకా వెళ్ళలేదు కానీ డిస్కషన్స్ లో ఉన్నవాళ్లు చెప్పిన దాని ప్రకారం ఓ రేంజ్ హాస్యం రాసుకున్నారట. లిప్ లాక్ కిస్సులు వగైరాలు కూడా ఉన్నాయట. అయితే దిల్ రుబా ఫలితం చూసిన కె ర్యాంప్ మరోసారి స్క్రిప్ట్ ని వడబోసి ఏమైనా పొరపాట్లు ఉన్నాయేమో సరిచూసుకునే పనిలో పడ్డట్టు సమాచారం. ఎంత యూత్ ని టార్గెట్ చేసుకున్నా వాళ్లకు నచ్చే విధంగా నెరేషన్ లేకపోతే ఏమవుతుందో దిల్ రుబా నిరూపించేసింది కాబట్టే ఈ జాగ్రత్త అవసరం. దర్శకుడిగా జైన్స్ నాని పరిచయమవుతున్న కె ర్యాంప్ లో యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తోంది. సంగీత బాధ్యతలు చేతన్ భరద్వాజ్ కు అప్పజెప్పారు. 'క'తో డబుల్ ప్రాఫిట్ బ్లాక్ బస్టర్ కొట్టిన కిరణ్ కు ఇప్పుడు దిల్ రుబా ట్రిపుల్ లాస్ వెంచర్ గా మిగలడం అంత ఈజీగా జీర్ణించుకునేది కాదు.

# పోలీస్ గెటప్‌లో గంగూలీ



తొలిఅడుగు, టీం ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ క్రికెట్ మైదానంలో ఎన్నో అద్భుతాలు సృష్టించారు. తనదైన బ్యాటింగ్‌తో, అద్భుతమైన బౌలింగ్‌తో ఆయన కోట్లాది మంది అభిమానుల్ని సంపాదించుకున్నారు. అయితే ఇప్పుడు గంగూలీ యాక్టింగ్‌లోకి అడుగుపెట్టారు. అయినా యాక్టింగ్ చేస్తున్నారని కొన్ని రోజులుగా టాక్ వినిపిస్తోంది. అయితే.. 'ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్' సిరీస్‌లో ఆయన ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నట్లు కొన్ని ఫోటోలు కూడా వైరల్ అయ్యాయి. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన వీడియోని నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది. 'ది బెంగాల్ టైగర్ మీట్స్ బెంగాల్ ఛాప్టర్' అంటూ ఈ వీడియోకి క్యాప్షన్ ఇచ్చింది. ఈ వీడియోలో గంగూలీ పోలీస్ యూనిఫాంలో కనిపిస్తారు. అది చూసి అందకు ఆశ్చర్యపోగా.. దర్శకుడు హీరో చేయాల్సిన పనులు చెబుతాడు. కానీ, గంగూలీ అవి చేయలేకపోవడంతో.. ఈ సిరీస్‌ని మార్కెటింగ్ చేయాలని కోరుతాడు. అందుకు ఆయన ఓకే అంటాడు. మొత్తానికి ఈ యాడ్ గంగూలీ అభిమానులనే కాదు.. అందరిని ఆకట్టుకుంటుంది. గంగూలీ నిజంగానే ఓ చిన్న పాత్రలో నటిస్తే బాగుంటుంది అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మార్చి 20వ తేదీ నుంచి 'ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్' ప్రసారం కానుంది.


# అనుష్క తప్పుకుంటే ప్రియదర్శి అందుకున్నాడు



తొలిఅడుగు, గత డిసెంబర్ లోనే విడుదల కావాల్సిన సారంగపాణి జాతకం ఎట్టకేలకు రిలీజ్ డేట్ దక్కించుకుంది. ఏప్రిల్ 18 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నట్టు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఇటీవలే వచ్చిన కోర్ట్ బ్లాక్ బస్టర్ కావడంతో ప్రియదర్శి మార్కెట్ పెరిగింది. ఇప్పుడు తర్వాతి సినిమా ఇదే కావడంతో బిజినెస్ పరంగా చాలా హెల్ప్ కానుంది. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ బ్యానర్ పై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ ఫన్ ఎంటర్ టైనర్ లో రూపా కొడువయూర్ హీరోయిన్ గా నటించింది. అతి త్వరలో సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి చేయబోతున్నారు.ఇక్కడ అనుష్క ఘాటీ ప్రస్తావన ఎందుకు వచ్చిందంటే ఏప్రిల్ 18 ముందు లాక్ చేసుకున్నది ఈ ప్యాన్ ఇండియా మూవీనే. యువి క్రియేషన్స్ సంస్థ క్రిష్ దర్శకత్వంలో రూపొందించిన ఈ లేడీ గ్యాంగ్ స్టర్ డ్రామా షూటింగ్ చివరి దశలో ఉంది. అయితే రిలీజ్ ఇంకో నెల రోజులు మాత్రమే ఉన్నప్పటికి ఘాటీ ఇంకా ప్రమోషన్లు మొదలుపెట్టకపోవడం పలు అనుమానాలు లేవనెత్తింది. ఇన్ సైడ్ టాక్ ప్రకారం పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమవుతోందట. విఎఫెక్స్ పనులతో పాటు రీ రికార్డింగ్ కు ఎక్కువ సమయం అవసరం పడటంతో పోస్ట్ పోన్ చేశారట. వాయిదాని అధికారికంగా ప్రకటించలేదు కానీ దాదాపు పక్కానే. ఇక్కడ మరో రెండు విషయాలున్నాయి. యువి టీమ్ ఒకపక్క విశ్వంభరని చూసుకుంటోంది. గ్రాఫిక్స్ టీమ్ ని మార్చడంతో ఎక్కువ ఫోకస్ దాని మీద పెట్టాల్సి వచ్చిందట. ఇంకోవైపు క్రిష్ కి హరిహర వీరమల్లు టీమ్ నుంచి పిలుపు వచ్చిందట. ప్రాజెక్టుని వదిలేసినప్పటికీ అధిక భాగం క్రిష్ డైరెక్ట్ చేసిందే కావడంతో ఎడిటింగ్, ఫైనల్ కాపీ చెకింగ్ లో ఆయన సహకారం కోరినట్టు వినికిడి.

# భారీ ఆశలతో సన్‌రైజర్స్

తొలిఅడుగు, : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్ 18కు త్వరలో తెరలేవనున్న సంగతి తెలిసిందే. మార్చి 22 నుంచి మే 25 వరకు జరిగే ఈ మెగా టోర్నమెంట్‌లో పది జట్లు బరిలో దిగుతున్నాయి. కిందటి సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ట్రోఫీని గెలుచుకోవాలనే పట్టుదలతో ఉంది. ఆస్ట్రేలియా సీనియర్ ఆటగాడు పాట్ కమిన్స్ కెప్టెన్సీలో హైదరాబాద్ తనఅదృష్టాన్ని పరీక్షించుకోనుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సన్‌రైజర్స్ సమతూకంగా ఉంది. ఒంటి చేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు.కిందటి సీజన్‌లో పరుగుల సునామీ సృష్టించిన అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ రెడ్డిలపై ఈసారి కూడా జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. ఓపెనర్లు అభిషేక్, ట్రావిస్ హెడ్‌లు కిందటి సారి విధ్వంసక బ్యాటింగ్‌తో పెను ప్రకంపనలు సృష్టించారు. అసాధారణ బ్యాటింగ్‌తో ఎన్నో రికార్డులను తిరగరాశారు. ఈసారి కూడా వీరిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. వీరికి తోడుగా ఇషాన్ కిషన్ వంటి మరో విధ్వంసక బ్యాటర్ జట్టుకు అందుబాటులోకి వచ్చాడు. మెగా వేలం పాటలో భారీ మొత్తం ధరకు ఇషాన్‌ను సన్‌రైజర్స్ సొంతం




చేసుకుంది. ట్రావిస్, అభిషేక్, క్లాసెన్, ఇషాన్, నితీశ్ రెడ్డిలతో హైదరాబాద్ బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. అంతేగాక పాట్ కమిన్స్ నేతృత్వంలోని బౌలింగ్ కూడా బాగానే ఉంది. రెండు విబాగాల్లో సమతూకంగా ఉన్న సన్‌రైజర్స్ ట్రోఫీపై కన్నేసింది. కమిన్స్ నాయకత్వం ప్రతిభకు యువ ఆటగాళ్ల సహకారం తోడైతే హైదరాబాద్ ఐపిఎల్ ట్రోఫీని సాధించడం ఖాయం. హైదరాబాద్ ఆటగాళ్లు ఇప్పటికే సాధన ప్రారంభించారు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ తదితరులు నెట్స్‌లో చెమటోడ్చుతున్నారు. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆటగాళ్లు సాధనలో నిమగ్నమయ్యారు. జట్టు సభ్యులు రెండు గ్రూపులుగా విడిపోయి ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడుతున్నారు. ప్రధానకోచ్ డానియల్ వెటోరి పర్యవేక్షణలో ఆటగాళ్లు సాధన చేస్తున్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగ్గా ఉన్న హైదరాబాద్‌ను ఐపిఎల్ ఫేవరెట్‌లలో ఒకటిగా పరిగణిస్తున్నారు. విధ్వంసక బ్యాటర్లు కలిగిన సన్‌రైజర్స్ ఈ సీజన్‌లో పెను ప్రకంపనలు

# బెంగళూరును ఊరిస్తున్న ఐపిఎల్!


తొలిఅడుగు,: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) టి20 టోర్నమెంట్ ప్రారంభమై ఇప్పటికే 17 సీజన్‌లు పూర్తయ్యాయి. 2008లో ఈ మెగా టోర్నమెంట్‌కు తెరలేచింది. 18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభమవుతోంది. ఈసారి పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. సుదీర్ఘ కాలంగా సాగుతున్న ఐపిఎల్ ప్రతిసారి అభిమానులను కనువిందు చేస్తుంది. ఈసారి కూడా ఈ టోర్నమెంట్ కోసం కోట్లాది మంది అభిమానులు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఐపిఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇరు జట్లు చెరో ఐదేసి సార్లు ట్రోఫీలను గెలుచుకున్నాయి. ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ మూడు ట్రోఫీలను సొంతం చేసుకుంది. రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్, డెక్కన్ ఛార్జెస్ ఒక్కో టైటిల్‌ను గెలుచుకున్నాయి. అయితే టోర్నమెంట్ ఆరంభం నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఒక్కసారి కూడా ట్రోఫీ సాధించలేక పోయాయి. ఈ మూడు జట్లకు ఐపిఎల్ ట్రోఫీ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.




ఐపిఎల్‌లోనే అత్యంత జనాదారణ కలిగిన జట్టుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు పేరుంది. ప్రతి సీజన్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగడం ఛాలెంజర్స్‌కు అనువాయితీగా వస్తోంది. రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే, విరాట్ కోహ్లి, ఎబి డివిలియర్స్, కెవిన్ పీటర్సన్, క్రిస్ గేల్, వెటోరి, డుప్లెసిస్ వంటి దిగ్గజాలు ఛాలెంజర్స్‌కు ప్రాతినిథ్యం వహించారు. అయితే ఇంత మంది స్టార్ క్రికెటర్లు జట్టుకు అందుబాటులో ఉన్నా బెంగళూరుకు ట్రోఫీ కలగానే మిగిలిపోయింది. ఐపిఎల్‌లోనే అత్యంత పటిష్టమైన జట్లలో బెంగళూరును ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిసారి ఈసాలా కప్ మనదే నినాదంతో బెంగళూరు బరిలోకి దిగుతోంది. కానీ ఒక్కసారి కూడా బెంగళూరు అదృష్టం కలిసి రావడం లేదు. మూడు సార్లు ఫైనల్‌కు చేరినా ఫలితం లేకుండా పోయింది. అన్ని ఫైనల్లలోనూ ఓటమి పాలై రన్నరప్‌తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2008 నుంచి ఐపిఎల్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న బెంగళూరు ట్రోఫీని మాత్రం సాధించలేక పోయింది. తొలి సీజన్‌లో రాహుల్ ద్రవిడ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే ఈసారి బెంగళూరు 14 మ్యాచుల్లో 4 మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. కానీ రెండో సీజన్‌లో కెవిన్ పీటర్సన్ జట్టుకు సారథ్యం వహించాడు. ఈసారి బెంగళూరు రన్నరప్‌గా నిలిచింది. మూడో సీజన్‌లో ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. నాలుగో సీజన్‌లో మళ్లీ ఫైనల్‌కు చేరింది. అయితే ఈసారి కూడా ఫైనల్లో పరాజయం పాలై రన్నరప్‌తో సంతృప్తి చెందింది. తర్వాతి మూడు సీజన్‌లలో లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. అయితే 2015లో ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. 2016లో జరిగిన సీజన్‌లో ఫైనల్‌కు చేరుకుంది. ఆ తర్వాత మళ్లీ పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరిచిది. వరుసగా మూడు సీజన్‌లలో లీగ్ దశలోనే నిష్క్రమించింది. అయితే తర్వాతి మూడు సీజన్‌లలో ప్లేఆఫ్‌కు చేరుకుంది. 2023లో లీగ్ దశలో ఇంటిదారి పట్టింది. కానీ కిందటి సీజన్‌లో మళ్లీ ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. ఈ సీజన్‌లో మాత్రం ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో ఉంది. యువ ఆటగాడు రజత్ పటిదార్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. బెంగళూరు మాజీ ఆటగాడు దినేశ్ కార్తీక్ ఈ సీజన్‌లో ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. విరాట్ కోహ్లి వంటి సీనియర్ ఆటగాడు కెప్టెన్సీ అనాసక్తి చూపించడంతో పటిదార్ సారథ్య బాధ్యతలు అప్పగించారు.

# ఖుష్దిల్‌కు జరిమానా

తొలిఅడుగు,: పాకిస్తాన్ ఆల్‌రౌండర్ ఖుష్దిల్ షాకు అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) షాకిచ్చింది. ఐసిసి ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గానూ అతడి మ్యాచ్ ఫీజులో 50శాతం మేర కోత విధిం చింది. అంతేకాదు.. క్రమశిక్షణ అంశంలో అతడి ఖాతాలో మూడు డిమెరిట్ పాయింట్లు జత చేసింది. ఇందుకు సంబంధించి ఐసిసి తాజాగా ప్రకటన విడుదల చేసింది. న్యూజిలాండ్‌తో తొలి టి20 సందర్భంగా ఖుష్దిల్ షా వ్యవహరించిన తీరుకు ఈ మేర కఠిన చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. కివీస్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడేందుకు అక్కడికి వెళ్లింది. న్యూజిలాండ్‌తో తొలి టి20 సందర్భంగా ఖుష్దిల్ షా తాను బ్యాటింగ్ చేస్తూ అతిగా ప్రవర్తించాడు. పాక్ ఇన్నింగ్స్‌లో కివీస్ యువ పేసర్ జకారీ ఫౌల్క్స్ బౌలింగ్‌లో వికెట్ల మధ్య పరుగులు తీసే క్రమంలో ఖుష్దిల్ షా.. ఫౌల్క్స్‌ను బలంగా ఢీకొట్టాడు. దీంతో ఐసిసి ఆర్టికల్ 2.12 నిబంధనల ప్రకారం ఖుష్దిల్‌పై ఈ చర్యలు తీసకు ఉంది. గత 24 నెలల కాలంలో ఇదే ఖుష్దిల్ మొదటి తప్పు కాబట్టి.. ఇంతటితో సరిపెట్టింది. ఆన్ ఫీల్డ్ అంపైర్లు వేన్ నైట్స్, సామ్ నొగస్కి, థర్డ్ అంపైర్ కిమ్ కాటన్, ఫోర్త్ అంపైర్ క్రిస్ బ్రౌన్ ఫిర్యాదు ఆధారంగా ఈ మేర ఐసిసి చర్యలు తీసుకుంది. ఖుష్దిల్ సైతం తన తప్పును అంగీకరించాడు.



# నష్టాలు మిగిల్చిన ఛాంపియన్స్ ట్రోఫీ




తొలిఅడుగు, : ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత ఓ ఐసిసి ఈవెంట్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం పాకిస్థాన్‌కు దక్కింది. ఈ ఏడాది జరిగిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి హెూస్ట్‌గా వ్యవహరించిన పాక్.. అన్ని చేదు అనుభవాలే మూటగట్టుకుంది. ఈ సిరీస్‌లో గ్రూప్ స్టేజ్ నుంచే వైదొలగడం.. భారత్ ఛాంపియన్ కావడం.. ట్రోఫీ ప్రధానోత్సవంలో పాక్ ప్రతినిధులను పిలవకపోవడం వంటి మింగుడుపడని ఘటనలు ఎన్నో జరిగాయి. అయితే తాజాగా పాకిస్థాన్ ఓ తేరుకోలేని సమస్యలో ఇరుక్కుపోయింది. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన పాక్‌కు ఈ టోర్నమెంట్ భారీ ఆర్థిక నష్టాలను అందించింది. ఈ టోర్నమెంట్ కోసం పాకిస్థాన్ 18 బిలియన్ పాకిస్థాన్ రూపాయిలు(58 మిలియన్ డాలర్లు) ఖర్చు చేసిందట. రావల్పిండి, లాహెూర్, కరాచీ స్టేడియంల ఆధునికీకరణకు ఈ డబ్బులు వెచ్చిందని స్థానిక మీడియా పేర్కొంది. అంతేకాక.. ఈవెంట్ సన్నహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. దీంతో కానీ, హెూస్టింగ్ ఫీజు కింద పాక్ అందుకుంది కేవలం 6 మిలియన్ డాలర్లు మాత్రమే. ఇక టకెట్ అమ్మకాలు, స్పాన్సర్స్ ద్వారా వచ్చిన డబ్బులు చాలా తక్కువే. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఈ టోర్నమెంట్ అక్షరాల 85 మిలియన్ డాలర్ల నష్టం మిగిల్చింది. ఇప్పుడు దీన్ని భర్తీ చేసేందుకు పాక్ బోర్డు ఆటగాళ్లు షాక్ ఇవ్వాలని ఆలోచిస్తుందట. వారి వేతనాల నుంచి భారీగా కోతలు విధించాలనే ప్లాన్‌లో ఉన్నట్లు సమాచారం.

# బిసిసిఐ నిర్ణయం సరైందే




తొలిఅడుగు,: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) 2025 సీజన్ నుంచి అర్థాంతరంగా వైదొలిగిన ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ హారీ బ్రూక్‌పై రెండేళ్ల నిషేధం విధించింది. అతనిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బిసిసిఐ) తీసుకున్న నిర్ణయాన్ని ఇంగ్లండ్ స్టార్ స్పిన్నర్లు మొయిన్ అలీ, ఆదిల్ రషీద్ సమర్థించారు. రెండేళ్ల పాటు బ్రూక్‌పై నిషేధం విధించడం తప్పేమీ కాదని, ఆటగాళ్లు అకస్మాత్తుగా 'తప్పుకోవాలనే' నిర్ణయం తీసుకోవడం వల్ల జట్టు కూర్పు దెబ్బతింటుందని మొయిన్ తెలిపాడు. గాయం వల్ల సీజన్ నుంచి తప్పుకొంటే ఎవరూ తప్పుబట్టరు. బోర్డు కూడా ఇందుకు మినహాయింపు ఇస్తుంది. కానీ వేరే కారణాలు చూపుతూ అర్థంతరంగా తప్పుకోవడం ఏమాత్రం సరికాదరి బ్రూక్ తీరును మొయిన్ అలీ తప్పుబట్టాడు. ఇదేవిధంగా రషీద్ కూడా బిసిసిఐ నిర్ణయాన్ని సమర్థించాడు. ఇదిలా ఉంటే.. ఐపిఎల్-2025 మెగా వేలంలో బ్రూక్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.6.25కోట్లకు కొనుగోలు చేసింది. మరోవైపు మొయిన్ అలీని కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఎంపికైన బ్రూక్.. మార్చి 22 నుంచి జరిగే ఐపిఎల్ 18వ సీజన్‌లో పాల్గొనాల్సి ఉంది. సవరించిన ఐపిఎల్ నిబంధనల ప్రకారం.. ఎవరైనా ఆటగాడు వేలంలో తన పేరు నమోదు చేసుకొని అమ్ముడైన తర్వాత సీజన్‌కు అందబాటులో ఉండాల్సిందే. గాయం తప్ప ఇతరత్రా కారణాలను సాకులుగా చెబితే కుదరదు. ఇలా సీజన్ నుంచి అనూహ్యంగా తప్పుకొన్న ఆటగాళ్లను రెండు సీజన్ల పాటు లీగ్‌లో పాల్గొనకుండా నిషేధం విధిస్తారు. ఈ మేరకు ఐపీఎల్ నియమావళిలో నిబంధనలు పొందుపరిచారు. తాజా నిబంధన ప్రకారమే హ్యారీ బ్రూక్‌పై చర్యలు తీసుకున్నట్లు బోర్డు అధికారి ఒకరు వెల్లడించారు. దీంతో 2025, 2026 సీజన్లలో బ్రూక్ పాల్గొనేందుకు వీలుండదు. ఈ మేరకు సదరు క్రికెటర్‌తో పాటు, ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు(ఇసిబి)కు సమాచారం ఇచ్చారు. నిజానికి బ్రూక్ ఇలా చేయడం ఇదేం మొదటిసారి కాదు.